## రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలకు అలాంటి పరిస్థితి ఉంది..

మొదటి పేజి తరువాయి

కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కోట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రేవంత్ రెడ్డికి గుణపాఠం

### అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలింది: ఎంపీ డీకే అరుణ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన వాతావరణం ఉంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు.. రాహుల్‌పై కేటీఆర్ మాస్ సెటైర్లు

### బీజేపీని గెలిపించిన రాహుల్‌కి కంగ్రాట్స్ అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

### రేవంత్ ప్రభుత్వంపై ఫైర్

మొదటి పేజి తరువాయి

"తొలి గండం దాటితే తొంబై ఏళ్ల ఆయుష్షు అని పెద్దల మాట. అల్లుని కంపెనీల కోసం అదానీ పరిశ్రమల కోసం అన్నదమ్ముల ఆస్తుల పెంపు కోసం ఢిల్లీకి మూటల చేరవేత కోసం పేదల భూములు లాక్కునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలను ఎదుర్కొని లాఠీల దెబ్బలు తిని, చేతులకు బేడీలు వేసుకొని, నెలలపాటు చెరసాలల పాలైనా భూములను చెరబట్టడంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం పట్టువదలడం లేదు. పట్నంలో పేదల గూళ్లు, ఉపాధి కేంద్రాలు పాలడబ్బాలు, చెప్పుల దుకాణాలు... పల్లెల్లో పేదల భూములు పల్లెల్లో గరీబోళ్ల ఇండ్లు పంటపొలాలు, పచ్చని పైర్లలో రేవంత్ అధికారుల స్వైర విహారం... కాదేది అణచివేతకు అనర్హం కాదన్నట్టు.. తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్ పాలన. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఏడాది కాలంగా ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితి.. దినదిన గండంగా తెలంగాణం. ఎట్లుండే తెలంగాణ.. ఎట్లాయే తెలంగాణ" అని కాంగ్రెస్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద మోదీకి ఘనస్వాగతం

మొదటి పేజి తరువాయి

ఈ విజయోత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కొద్దిసేపటి క్రితమే బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న వేలాది బీజేపీ కార్యకర్తలు, నేతలు ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. మోదీ వెంట కేంద్రమంత్రులు, బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా కూడా వచ్చారు. ప్రధాని మోదీని గజమాలతో సత్కరించారు. ఇక, ఈ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ అభ్యర్థులను మోదీ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కార్యకర్తలు మోదీ నినాదాలతో హెూరెత్తించారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు ఎన్నికల సంఘం బ్రేక్

మొదటి పేజి తరువాయి

తెలంగాణ కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. కానీ ఈరోజు రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో దరఖాస్తులను నిలిపివేసింది. కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల దరఖాస్తు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోని వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నిన్న శుభవార్త చెప్పింది. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు కూడా మీసేవ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ వేస్తున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## టీమిండియా, ఇంగ్లండ్ వన్డే సిరీస్

ఆడని సంగతి తెలిసిందే. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నందున అతడిని తుది జట్టుకు ఎంపిక చేయలేదని కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. రేపు (ఫిబ్రవరి 9) టీమిండియా-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే జరగనున్న నేపథ్యంలో... కోహ్లీ ఫ్యాన్స్ కు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ శుభవార్త చెప్పాడు. కోహ్లీ మ్యాచ్ ఫిట్ నెస్ తో ఉన్నాడని, ప్రాక్టీసు సెషన్ కు కూడా వచ్చాడని, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడాడని వెల్లడించాడు. కోహ్లీ రెండో వన్డేలో బరిలో దిగే అవకాశాలున్నాయని అన్నాడు. ఇక, కోహ్లీ టీమ్ లోకి వస్తే యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ లలో ఎవరిని జట్టు నుంచి తొలగిస్తారన్న ప్రశ్నకు మాత్రం సితాంశు కోటక్ సమాధానం దాటవేశాడు. ఆ విషయం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చూసుకుంటారని... దీనిపై తాను మాట్లాడలేనని వెల్లడించాడు.

## ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014పై కేంద్రమంత్రితో చర్చించిన డిప్యూటీ సీఎం..

హైదరాబాద్: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం..

# పవన్ కళ్యాణ్ రియాక్షన్ ఇదే..

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం వైపు పరుగులు పెడుతోంది. రెండుసార్లు అధికారం చేజిక్కించుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సహా ఆ పార్టీ నేతలు ఘోరంగా ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ సైతం చతికలపడిపోయింది. దీంతో బీజేపీ విజయం దాదాపు ఖరారయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయం పార్టీ విజయ ఢంకా మోగించడంతో ఎన్డీయే శ్రేణులు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు బీజేపీ కూటమికి శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ, కూటమి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.."2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. ప్రధాని మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్రస్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, ఆ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. ప్రధాని మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ఢిల్లీ ప్రజలు విశ్వసించారు. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా




అర్థం చేసుకున్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులయ్యారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో విజయానికి కారకులైన వారందరికీ హృదయపూర్వక అభినందనలు" తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన

చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు.




ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

# బీజేపీ ఘన విజయం.. తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖుల రియాక్షన్..

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్రమోదీ పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనమని ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి తరఫున ప్రచారం చేసి విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌తో సహా ఆ పార్టీ ముఖ్య నాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని మంత్రి చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్ధాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారని అన్నారు. కాంగ్రెస్ సమాధిపై ఢిల్లీ ప్రజలు మరో రాయిని పేర్చారని మంత్రి సత్యకుమార్ ఎద్దేవా చేశారు. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చిదిద్దడానికి బాటలు వేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఈసారి బీజేపీని ఆదరించిన దక్షిణాది రాష్ట్రాల ప్రజలకూ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. గెలుపొందిన వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఆప్ అధినేత కేజ్రీవాల్ నిలబెట్టుకోలేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని కేంద్రమంత్రి మండిపడ్డారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని ఆయన చెప్పుకొచ్చారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తోపాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని, బీజేపీ గెలుపుతో ఆ రెండూ పోతాయని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో



ప్రచారం చేసిన ప్రతి చోటా బీజేపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారని పెమ్మసాని చెప్పుకొచ్చారు. ఆ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని, అందుకే డబుల్ ఇంజన్ సర్కార్‌ని గెలిపించాలని సంతోషం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ ప్రజలకు మంచి నీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. ఆయన మంచి చేస్తారని రెండు సార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదురుకొన్నారని ధ్వజమెత్తారు. నీతి నిజాయతీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారు కాబట్టే ప్రజలు అతన్ని ఓడించారని చెప్పుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలను ప్రజలు విశ్వసించడం లేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చెప్పుకొచ్చారు.

### ఫలించని జైలు సెంటిమెంట్..

# ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ..

మొదటి పేజి తరువాయి

ఘోర పరాభవాన్ని రుచి చూశారు. రెండు సార్లు వరసగా గెలిచిన ఆప్ ఈసారి ప్రధాని మోదీ దెబ్బకు చతికలపడిపోయింది. మరోవైపు 27 ఏళ్ల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ అధికారం చేపట్టనుంది. దీంతో ఎన్డీయే కూటమి శ్రేణులు దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు.

**వైఎస్ జగన్..**

అయితే ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు "జైలు సీఎం" సెంటిమెంట్ ఏమాత్రం కలిసిరాలేదని చెప్పొచ్చు. జైలుకు వెళ్లొచ్చిన రాజకీయ నేతలు ముఖ్యమంత్రులు అవుతున్న ట్రెండ్ దేశంలో కొన్నేళ్లుగా కొనసాగుతోంది. 2019 సంవత్సరానికి ముందు అవినీతి కేసుల్లో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి జైలుకు వెళ్లారు. దాదాపు 10 నెలలపాటు జైలులో ఉన్న జగన్.. అనంతరం 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఏకంగా 151 సీట్లు కైవసం చేసుకున్నారు.

నారా చంద్రబాబు నాయుడు..

2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు సైతం దాదాపు రెండు నెలలపాటు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జైలులో ఉన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిన అప్పటి వైసీపీ సర్కార్ ఆయన్ను జైలుకు పంపించింది. అనంతరం బయటకు వచ్చిన చంద్రబాబు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుపెట్టుకుని ఏకంగా 164 సీట్లు కైవలం చేసుకుని




వైసీపీని చిత్తు చేశారు.

రేవంత్ రెడ్డి..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా గతంలో జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. 2015 సంవత్సరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూశారని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆయన్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి చేరారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకున్నారు.

హేమంత్ సోరెన్..

అలాగే జార?ండ్ ముక్తీ మోర్చా-జేఎంఎం హేమంత్ సోరెన్ సైతం 2024లో భూ కుంభకోణంలో అరెస్టయ్యారు. ఆయన కూడా దాదాపు ఐదు నెలలపాటు జైలు జీవితం అనుభవించారు. ఆ తర్వాత గతేడాది జూన్‌లో జైలు నుంచి విడుదల అయ్యారు. అనంతరం జరిగిన జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బర్హైత్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. 39,791 ఓట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చేసిన జార?ండ్ ముఖ్యమంత్రి పీఠాన్ని సోరెన్ అధిరోహించారు.

కేజ్రీవాల్..

కానీ, జైలు సీఎం ట్రెండ్‌కు ఆప్ అధినేత కేజ్రీవాల్ బ్రేక్ వేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో 21 మార్చి 2024న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. దాదాపు 6 నెలలపాటు ఆయన తీహార్‌లో జైలులో ఉన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో విడుదల అయ్యారు. ఆ తర్వాత ఆప్ నేత అతిషిని ఆయన ఢిల్లీకి సీఎంని చేశారు. తాజాగా జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ ఘోర ఓటమిని చవిచూశారు. దీంతో జైలు సీఎం ట్రెండ్‌కు బ్రేక్ వేసిన నేతగా కేజ్రీవాల్ నిలిచారు.

# హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం...

## ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి



పులివెందుల :జిల్లా ఎస్పీ శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పులివెందుల పట్టణం లో డి.ఎస్.పి శ్రీ మురళినాయక్ అధ్యవర్యంలో పోలీసుల అవగాహన ర్యాలీ నిర్వహిస్తూ హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పులివెందుల డి.ఎస్.పి శ్రీ మురళి నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పులివెందుల పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి శ్రీనివాస హాల్, ఓల్డ్ గంగిరెడ్డి హాస్పిటల్, పూలంగళ్ళ సర్కిల్, పాత బస్ స్టాండ్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పూలంగళ్ళ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. పులివెందుల ట్రాఫిక్ సి.ఐ హాజీ వలి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ బి.వెంకటప్రసాద్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈకార్యక్రమంలో పులివెందుల అర్బన్ సి.ఐ నరసింహులు, రూరల్ సి.ఐ వెంకటరమణ, సబ్ డివిజన్ ఎస్.ఐ లు, లయోలా కాలేజ్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో అంజన్న హుండీ లెక్కింపు (స్వామి వారి పరకామణి)...



చక్రాయపేట : రాయలసీమ జిల్లాల్లో పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో రామబాణంతో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి హుండీల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆలయంలో రోజులకు గాను స్వామి వారి హుండీలు లెక్కించగా లిరూ17.0,0,750....నగదు, 000 4మిల్లీ గ్రాముల బంగారు,.....కేజీల వెండి వస్తువులు, అన్నదానం హుండీ ద్వారా రూ.30,0,65 భక్తులు సమర్పించారని తెలిపారు. అధికారులు,దేవస్థానం ఉద్యోగులందరు రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు సాంప్రదాయ వస్త్రధారణతో పరకామణి నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ భారతి,ఆలయ ప్రధాన,ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి,రాజా స్వామి,ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర,సిబ్బంది, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది,మారేళ్లమడక వీఆర్వో మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య




వేంపల్లి : వేంపల్లి:తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ల్యాబ్ ను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ హరి ని అడిగి మలేరియా, డెంగ్యూ కేసులు గురించి వివరాలు అడిగి తెలిదుకోవడం జరిగినది. తాళ్లపల్లె లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త జ్యోతి ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పెంపు:

## కార్యనిర్వహణాధికారి బిసి కార్పొరేషన్,కడప శ్రీ జయసింహ.

పులివెందుల : ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహ ఒక ప్రకటనలో వెల్లడించారని కావున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి రాముడు తెలియజేశారు.

# హిందూ హైందవ ధర్మం కోసం మనందరం పోరాటం చెయ్యాలి



లింగాల : హిందూ హైందవ ధర్మం కోసం మనందరం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని రాయలసీమ భాగవత మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం వెలిదండ్ల రామాలయంలో ఐదవ రోజు భావత పఠనం పాల్గొన్న ఆయన మాట్లాడారు. హిందూ సనాతన ధర్మం కోసం ప్రతి హిందువు, భారతీయుడు ముందుకు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు హిందూ ధార్మిక కార్యక్రమాలకు, భాగవత పఠనం కు వెళ్ళినప్పుడు ప్రతి భాగవత సభ్యుడు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా మెడలో వేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వాలపై పోరాటం సాధించి ప్రతి సభ్యునికి రూ. పదివేల పింఛన్ సాధించేలా, పుణ్యక్షేత్రాల్లో నేరుగా దర్శన కలిగించేలా దేవాదాయ శాఖతో చర్చిస్తున్నామని వెల్లడించారు. కాలా తీతమైనా సాధించి తీరుతామన్నారు. దేవరకోన హర హర మహా క్షేత్రం భాగవత పఠాన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో భాగవత సమాజ సంఘాలు మూడు ఉండగా నేడు బాలకృష్ణ రెడ్డి చొరవతో 12 సమాజ సంఘాలు, 5 వేళ మంది సభ్యులు ఏర్పడడం అభినందనీయమని చెప్పారు. భాగవత పఠనం ముగింపు సందర్భంగా వె లిదండ్లలో ఆదివారం నిర్వహించే కలశపూజ, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ప్రతి హిందువు భావత పండితులకు ఆహ్వానమేనని వెల్లడించారు. గ్రామ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# బుడ్డ శనగ రైతును ఆదుకోండి

పులివెందుల : ప్రకృతి వైపరీత్యాల కారణంగా అన్ని విధాల నష్టపోయిన శనగ రైతును ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పులివెందుల ప్రాంతంలో దెబ్బతిన్న శనగ పంటను శుక్రవారం వారు పరిశీలించారు.ఈ సందర్భంగా సాగుకు వెచ్చించిన పెట్టుబడి, ఖర్చులు తదితర విషయాలను తెలుసుకున్నారు. అనంతరవారు మాట్లాడుతూ గత ఏడాది రబీ సీజన్లో వాతావరణం అనుకూలించడంతో చాలామంది రైతులు ప్రధాన పంటగా పప్పు సెనగ సాగించారన్నారు. అయితే విత్తనం వేసినప్పటినుంచి పూత పిందె వేసే వరకు ఒకవైపు చిరుజల్లులు మరోవైపు మబ్బులు వెంటాడడంతో పంట తీవ్రంగా దెబ్బతినిందన్నారు. ఎకరాకు రెండు లేదా మూడు క్వింటాల సెనగలు తయారయ్యే అవకాశం ఉందన్నారు. ఈ లెక్కన బేరిజు వేసుకుంటే పంటకు వెచ్చించిన పెట్టుబడి ఏమాత్రం రైతులకు గిట్టుబాటు ధర లభించదని వారు వెల్లడించారు. ప్రస్తుతం పంట నూర్పిడి దశలో ఉందన్నారు. వాతావరణం అనుకూలించక తీవ్రంగా దెబ్బతిన్న శనగ రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. ఆ మేరకు దెబ్బతిన్న ప్రతి శనగ రైతుకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి, తదుపరి సాగుకు ప్రత్యామ్నాయ వసతి కల్పించాలని వారు రైతుల పక్షాన కోరారు.

# ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల : ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం తన నివాసం దగ్గరకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, ప్రజల నుండి వచ్చినటువంటి వినతులను స్వీకరించి



పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపడతామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న హామీల అమలుకు చర్యలు చేపట్టలేదని, అధికారంలోకి వచ్చేందుకే అనేక వాగ్దానాలు ఇచ్చి, ఇప్పుడు హామీలు చేయలేకపోతున్నామని చెప్పడం సబబు కాదు అని, ప్రతి వైసిపి కార్యకర్త ఎవరు అధైర్పడకుండా ఉండాలని, వైసిపి పార్టీ ప్రతి నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటామని ,రాబోవు రోజుల్లో మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి ఒక్కరము కలిసి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉండెల సుబ్బారెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



లింగాల : లింగాల మండలం తేరనామా పల్లి గ్రామానికి చెందిన ఉండల సుబ్బారెడ్డి (80 సంవత్సరాలు) మరణించడం తో భార్య ఓబుళమ్మ, కుమారుడు లక్ష్మీ నారాయణ రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నారాయణమ్మ, సర్వేశ్వరి,చంద్రకళ,కోడలు గంగభవాని, అల్లుళ్ళు శివ శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహ రెడ్డి,మనవళ్ళు యశ్వంత్ రెడ్డి,జయంత్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం అనే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు సన్నిహితులు మరణించిన సమయంలో పుట్టెడు దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులు మనసు నిబ్బరం చేసుకుని నేత్రదానం చేసేందుకు 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఒక వ్యక్తి నుండి సేకరించే నేత్రాలు అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే పుణ్యకార్యం నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, బంధువులు, సన్నిహితులు మరియు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# రహదారి భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత




పులివెందుల : ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు.శ్రీనిత,ఎన్. శ్రీనివాసులు రెడ్డి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థినిలు భద్రతపై అవగాహన కల్పించడానికి నినాదాలు చేస్తూ రోడ్డుకు కుడి వైపున నడవాలి,రోడ్డు దాటే అందుకు పాదా చారులు క్రాసింగ్ ఉపయోగించాలి,రోడ్డు దాటే ముందు రెండు వైపులా చూడాలి,రోడ్డుపై ఆటలాడకూడదు,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలి,డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ వాడకూడదు,అధిక వేగం నివారించాలి, సీట్ బెల్ట్ ధరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.సి. బాల నారాయణ,డాక్టర్.కె.విజయలక్ష్మి ,డాక్టర్. రాధిక, కరిష్మా ,సువర్ణ ,ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ వైసీపీలోకి చేరిక



గార్లదిన్నె : కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఈరోజు జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని వైసీపీ లోకి చేరారు అలా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సాదరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు అలాగే అనంతపురం జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన బండ్లపల్లి ప్రతాపరెడ్డి కూడా జగన్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా గార్లదిన్నె మండల కేంద్రంలోని ఆయన అభిమానులు మరియు వైసిపి కార్యకర్తలు టపాకాయలు పేల్చి వారు ఆనందంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు మండల నాయకులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శైలజనాథ్ సింగనమల నియోజకవర్గానికి చాలా మంచి పనులు చేసే అభివృద్ధి చెందడానికి చాలా కృషి చేశారని వైసిపి పార్టీలో చేరినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఈ సింగనమల వర్గం ఆ నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతాదని ఈ నియోజకవర్గ అభివృద్ధి చేయడం ఆయన వల్లే అవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి, వనమాల నాగరాజు, ఇల్లూరు తూర్పుంటి తిరుపాలు, నరసింహ,జయరాజు,ఏకే నరసింహా, తూర్పుంటి నరసింహ,కణంపల్లి ఆది, రామకృష్ణ పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీలో యుపిఎస్ సి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో యుపిఎస్ సి పరీక్షలపై విద్యార్థులతో అవగాహన సదస్సును నిర్వహించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శు క్రవారం ట్రిపుల్ ఐటీ సిఎస్ఇ విభాగం డాక్టర్ రత్నకుమారి పర్యవేక్షణలో అయ్యపు ఫణి వంశీనాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో అంకితభావం, చిత్తశుద్ధితో యుపిఎస్ సిని సాధించగలరని చెప్పారు. తాను ప్రతిష్టాత్మకమైన బాంబే ఐఐటిలో బిటెక్ చదివి, ప్రీమియర్ సాఫ్ట్ వేర్ సంస్థలో రూ. కోటి వార్షిక వేతనంతో ఉద్యోగం పొందినట్లు చెప్పారు. జీవితంలో మంచి స్థానం సంపాదించినప్పటికి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆ ఉద్యోగాన్ని విడిచిపెట్టినట్లు చెప్పారు. తన సొంత ప్రిపరేషన్ ద్వారా మొదటి ప్రయత్నంలోనే యుపిఎస్ సి 2014 ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తి చేసినట్లు తెలిపారు. అంకితభావం, చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ యుపిఎస్ సిని సాధించగలరని విద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాష్, ప్లేస్మెంట్ అధికారి సుందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో యుపిఎస్ సి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన



వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో యుపిఎస్ సి పరీక్షలపై విద్యార్థులతో అవగాహన సదస్సును నిర్వహించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శు క్రవారం ట్రిపుల్ ఐటీ సిఎస్ఇ విభాగం డాక్టర్ రత్నకుమారి పర్యవేక్షణలో అయ్యపు ఫణి వంశీనాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో అంకితభావం, చిత్తశుద్ధితో యుపిఎస్ సిని సాధించగలరని చెప్పారు. తాను ప్రతిష్టాత్మకమైన బాంబే ఐఐటిలో బిటెక్ చదివి, ప్రీమియర్ సాఫ్ట్ వేర్ సంస్థలో రూ. కోటి వార్షిక వేతనంతో ఉద్యోగం పొందినట్లు చెప్పారు. జీవితంలో మంచి స్థానం సంపాదించినప్పటికి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆ ఉద్యోగాన్ని విడిచిపెట్టినట్లు చెప్పారు. తన సొంత ప్రిపరేషన్ ద్వారా మొదటి ప్రయత్నంలోనే యుపిఎస్ సి 2014 ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తి చేసినట్లు తెలిపారు. అంకితభావం, చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరూ యుపిఎస్ సిని సాధించగలరని విద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాష్, ప్లేస్మెంట్ అధికారి సుందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# వీర మహిళల పై అనుచిత వ్యాఖ్యలు తగదు

## జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లి : జనంలోకి జనసేన పార్టీ కార్యక్రమం లో బాగంగా శుక్రవారం తమ అధినా యకుడు,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజ కవర్గంలో సభలో పాల్గొ న్నారు.ఇందులో బాగంగా స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పై వాస్తవాలు మాట్లాడిన ఉమ్మడి కడప జిల్లా టి సుండుపల్లి మండల జనసేన పార్టీ వీర మహిళ రెడ్డి రాణి వాస్తవాలు మాట్లాడినందుకు స్థానిక మండల అధ్యక్షులు రామ స్వామి రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు గురించి జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ స్పందిస్తూ రామస్వామి రెడ్డి వీర మహిళ రెడ్డి రాణికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు వీర మహిళల పై ఇంకోసారి నోటి కొచ్చినట్లు మాట్లాడితే జనసేన పార్టీ చట్ట పరమైన చర్యలు అధిష్టానం తీసుకుంటుందని దాసరి రవిశంకర్ హెచ్చరించారు. భవిష్యత్తు ఇలాంటి వి పునరావృతం కాకుండా ఉండా లని సూచించారు.ఈ సమావేశంలో వేంపల్లి మండల జనసేన పార్టీ యువ నాయకులు నాగ మల్లికా ర్జున, మహబూబ్ బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# 12వ తేది వరకు సబ్సిడీ రుణాలకు గడువు పెంపు

## ఎంపిడిఓ కుళాయమ్మ

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు పెంచినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. శుక్రవారం వేంపల్లెలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను అర్హులైన అందరికి అందించాలనే ఉద్దేశంతో 7 వ తేది నుండి 12వ తేది వరకు గడువు పెంచినట్లు చెప్పారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి యూనిట్ల స్థాపనకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వేంపల్లె మండలానికి నిరుద్యోగులు ఉపాధి యూనిట్లు ఏర్పాటు కోసం 127 యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. వాటిలో మైనార్టీకి 70, ఎస్సీ కు 19, బిసికి 27, ఈడబ్ల్యు ఎస్ కు 4,కాపు(బలిజ) 7 యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. లబ్ధిదారులకు ఎస్ బిఐ, హెచ్ డిఎఫ్ సి, కెనారా, యూనియన్, గ్రామీణ బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలను అందిస్తారని చెప్పారు.



# పరిసర ప్రాంతాల్లో శుభ్రత పాటించాలి

## సిజనల్ వ్యాధుల పట్ల అవగాహన



వేంపల్లె : ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. శు క్రవారం డ్రై డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సి ల్యాబ్ ని తనిఖీ చేశారు. అలాగే మలేరియా, డెంగ్యూ కేసులు నమోదుపై టెక్నీషియన్ తో ఆరాతీసారు. తాళ్లపల్లి గ్రామంలో ఇంటింటా ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టారు. మలేరియా, డెంగ్యూ వంటి సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి మూడుసార్లు ల్యాబ్ కు అందజేయాలని ఆదేశించారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించాలన్నారు. ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్త సుజాత పాల్గొన్నారు.

# ఐదవ రోజు చేరుకున్న భాగవత సప్తాహం



లింగాల : లింగాల మండలం వెలిదండ్ల రామాలయంలో ఐదవ రోజు చేరుకున్న భాగవత పఠనం లో భాగంగా హిందూ హైందవ ధర్మం కోసం మనందరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ భాగవతం మీడియా ఇన్చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి అన్నారు. అలాగే హిందూ సనాతన ధర్మం కోసం ప్రతి హిందువు, భారతీయుడు ముందుకు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. హిందూ ధార్మిక కార్యక్రమాలకు, భాగవత పఠనం కు వెళ్ళినప్పుడు ప్రతి భాగవత సభ్యుడు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా మెడలో వేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వాలపై పోరాటం సాధించి ప్రతి సభ్యునికి పదివేల రూపాయలు పింఛన్ సాధించేలా, పుణ్యక్షేత్రాల్లో నేరుగా దర్శన కలిగించేలా ఏ గ్రామానికి వెళ్లిన భాగవత సభ్యునికి బస్సులో ఉచిత ప్రయాణం ఉండేలా ఇలా అన్ని విధాలుగా అన్ని శాఖ అధికారులతో దిశా నిర్దేశం చేయించాలని అలాగే దేవాదాయ శాఖతో చర్చిస్తున్నామని వెల్లడించారు. కాలా తీతమైనా సాధించి తీరుతామన్నారు. దేవరకోన హర హర మహా క్షేత్రం భాగవత పఠాన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో భాగవత సమాజ సంఘాలు మూడు ఉండగా నేడు బాలకృష్ణ రెడ్డి చొరవతో 12 సమాజ సంఘాలు, 5 వేళ మంది సభ్యులు ఏర్పడడం అభినందనీయమని చెప్పారు. భాగవత పఠనం ముగింపు సందర్భంగా వె లిదండ్లలో ఆదివారం నిర్వహించే కలశపూజ, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ప్రతి హిందువు భావత పండితులు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగవత సప్తాహ పండితులు చుట్టుపక్కల గ్రామాల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన ఉండెల సుబ్బారెడ్డి నేత్రదానం



లింగాల :లింగాల మండలం తేరనామా పల్లి గ్రామానికి చెందిన ఉండల సుబ్బారెడ్డి (80 సంవత్సరాలు) మరణించడం తో భార్య ఓబుళమ్మ, కుమారుడు లక్ష్మీ నారాయణ రెడ్డి, కుమార్తె లు లక్ష్మీ నారాయణమ్మ, కోడలు సర్వేశ్వరి, చంద్రకళ,గంగభవాని, అల్లుళ్ళు శివ శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహ రెడ్డి,మనవళ్ళు యశ్వంత్ రెడ్డి,జయంత్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం అనే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా బంధువులు సన్నిహితులు మరణించిన సమయంలో పుట్టెడు దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులు మనసు నిబ్బరం చేసుకుని నేత్రదానం చేసేందుకు 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే పార్థివ దేహం వద్దకే వచ్చి అంత్యక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఒక వ్యక్తి నుండి సేకరించే నేత్రాలు అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించే పుణ్యకార్యం నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు, బంధువులు, సన్నిహితులు మరియు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు ఫిబ్రవరి12 వరకు పెంపు



లింగాల: ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను ఫిబ్రవరి 7 వరకు లాస్ట్ అని ప్రకటించారు. కానీ అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి ఫిబ్రవరి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి జయసింహ అన్నారు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు...



కనేకల్ : కనేకల్ మండల పరిధిలో మాల్యం గ్రామంలో శుక్రవారం సాయంకాలం రోజున నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్సిపి కనేకల్ మండలం కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డిని మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు కలిసి పూలమాలతో శాలువాలతో సత్కరించారు సన్మానించడం జరిగింది ఇందులో అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న ,మండల ఉపాధ్యక్షులు వేమన్న, మహేష్, గోవిందా, హల్లి నాగరాజు, గోవిందా, రామన్న, మారంపల్లి తిమ్మప్ప ,నాగరాజు, గోవిందా, మారెన్న ,చంద్ర ,మారెంపల్లి హనుమంతు, ఇంకా నియోజకవర్గ టి యు సి అధ్యక్షులు డి, శ్రీనివాసులు అందరూ పాల్గొన్నారు.

# మాజీమంత్రి వైసీపీలోకి చేరిక

ఇల్లూరు గ్రామంలో నాయకులు నరసింహ తిరుపాలు

గంగోలినరసింహ శైలజనాథ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు



గార్లదిన్నె : గార్లదిన్నె మండలం ఇల్లూరు ఇల్లూరు గ్రామంలో శైలజనాథ్ అభిమానులు అభిమానులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శైలజనాథ్ జగన్ సమక్షంలో వైసిపి పార్టీ కండువా కప్పుకున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు గతంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లూరు గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసి వారికి గూడు కల్పించింది శైలజనాథ్ అని ఆయన మరింతగా మా గ్రామ అభివృద్ధికి తోర్పడతాడని తెలియజేశారు పార్టీలోకి వైసిపి కార్యకర్తలు అందరూ కలిసి వేడుక చేసుకున్నారు

## డాక్టర్ సాకే శైలజనాథ్ వైసిపి పార్టీలేకి చేరిన సందర్భంగా వైసిపి తీర్థం పుచ్చుకున్నారు

మాజీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి శైలజనాథ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు



గార్లదిన్నె : గార్లదిన్నె మండల కేంద్రంలో శైలజనాథ్ వైసీపీలో చేరిన సందర్భంగా మాజీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి మరియు శైలజనాథ్ అభిమానులు వైసిపి కార్యకర్తలు అందరూ పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి వైసీ పార్టీలో చేరినందుకు కార్యకర్తలు నాయకులు కేరింతలతో ఆనందోత్సవాల మధ్య మధ్య బాణాసంచి కాల్చి సంతోషం వ్యక్తం చేశారు ఓపిరెడ్డి మాట్లాడుతూ మేమంతా శైలజనాథ్ వెంట ఉంటామని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలియజేశారు

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి అహ్వానం

మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర దేవాలయం నుంచి ఎమ్మెల్యేకు ఆహ్వానం

బ్రహ్మోత్సవాలకు సంబంధించిన క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మహాశివుని ఆశీస్సులు నగర ప్రజలంపై ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష



: అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో జరగనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఆహ్వానించారు. ఆలయ ఈఓ రమేష్, ప్రధాన అర్చకుడు, భక్తులు నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరిలతో పాటు పలువురు భక్తులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. అర్బన్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన క్యాలండర్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఏ రోజు ఏ ఉత్సవం ఉంటుందని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. 19వ తేది నుంచి మార్చి ఒకటవ తేది వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఉంటాయని వారు వివరించారు. మహాశివరాత్రి నుంచి శ్రీ శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలకు తనకు ఆహ్వానం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నగర ప్రజలపై శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి..

నల్లబెల్లి : : నల్లబెల్లి మండల కేంద్రంలో 2వ శనివారం కరెంటు ప్రత్యేక మరమ్మత్తుల నిమిత్తం నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి,నందిగామ,రంగాపురం,సబ్ స్టేషన్ లో పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున మండల ప్రజలు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు. సిబ్బందికి సహకరించగలరని మనవి. విద్యుత్ .హరిప్రసాద్ తెలుపరు.

TSNPDCL

## ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుచున్న రణస్థలం



రణస్థలం : గోశాల మరియు శ్రీ రాధాకృష్ణ మందిరం ప్రారంభోత్సవం, జగన్నాథ సుభద్ర బలభద్ర విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం. రణస్థలం మండలం బంటుపల్లి పంచాయితీ పరిధిలోని గోశాల, రాధాకృష్ణ మందిరం ఆలయ ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు గణంగా జరుగుచున్నాయి. ఈ కార్యక్రమాలు శ్రీకృష్ణ చైతన్య మిషన్ వర్తమాన అధ్యక్షుడు కేశవ గోస్వామి మహారాజ్ అధ్వర్యంలో ఎంతో పవిత్రంగా ఉత్సాహంగా జరుగుచున్నాయి. దేశం నలుమూలల నుండి సాదువులు, వేల సంఖ్యలో భక్తులు హాజరౌతున్నారు. శుక్రువారం జగన్నాథ, సుభద్ర, బలభద్ర, దేవతా విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం గణంగా జరిగింది. గోశాల మరియు శ్రీ రాధాకృష్ణ మందిరం లో నాలుగవ రోజు సుదర్శన హోమం పూజా కార్యక్రమాలు గణంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్), ఎం పి కలిశెట్టి అప్పలనాయుడు, భక్తులు స్వాములు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రణాళికలను రూపొందించాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, : జిల్లాలో విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రణాళికలను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఉదయం 2024-25సంవత్సరం జిల్లాలో మాక్ వ్యాయామాలు నిర్వహించడం పై,కరువు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన అంశాల పైన ఎన్ డి.ఆర్.ఎఫ్ బృందం తో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, కరువు సంభవించినప్పుడు సంసిద్ధత ప్రణాళికలు, సమన్వయం మరియు ప్రతిస్పందన వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.రానున్న వేసవిపరిస్థితిలను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలన్నారు.కరవు,తదితర విపత్కర పరిస్థితులపై జిల్లా యంత్రాగాన్ని సిద్ధం చేసేందుకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేసేందుకు వాకీటాకీలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అవసరమైనప్పుడు డ్రోన్ల ద్వారా కూడా సేవలను అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు.వేసవిలో నీటి వనరులు ఎండి పోవడం జరుగుతుందని,వ్యవసాయం, తాగునీటి సరఫరా మరియు నీటి కొరతకు ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించి తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.నీటి వినియోగ పరిమితులు, పరిరక్షణ చర్యలు మరియు కరువు యొక్క మొత్తం స్థితి గురించి ప్రజలకు తెలియజేసేలా కమ్యూనికేషన్ వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి ఉందన్నారు.కరువు ప్రభావాలను తగ్గించడానికి స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యూహాలను అభివృద్ధి చేయాల్సి ఉంటుందన్నారు డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ,కరువు తదితర విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా,డివిజన్,మండల స్థాయిలలో కంట్రోల్ రూములను ఏర్పాటుచేసి ఎప్పటి కప్పుడు తగు సూచనలు జారీ చేయడం జరుగుతున్నదని అన్నారు. కరువుపరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు ఏమేం తీసుకోవాలో అందుకనుగుణంగా ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ప్రజారోగ్యం, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్, ఫిషరీస్, డిఆర్ డిఎ, డ్వామా,అగ్నిమాపక, పోలీస్, భూగర్భ జల వనరుల శాఖల వారు చేపడుతున్న కరువు నివారణ చర్యలను ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి వివరించారు.వేసవికాలంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ , పశుసంవర్ధక , ఆర్డబ్ల్యూఎస్, మరియు మున్సిపల్ తదితర శాఖలు చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు ఎన్డీఆర్ ఎఫ్ సి ఐ, గోపాలకృష్ణ మాట్లాడుతూ,కరవు ప్రతిస్పందన ప్రణాళికలలోని అంతరాలను గుర్తించడం మరియు భవిష్యత్ సంసిద్ధతను మెరుగుపరచడానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు సిఫారసు చేయాలని కోరారు.నిజమైన కరవు,ఎమర్జెన్సీ తలెత్తితే కమ్యూనిటీలు, ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలు త్వరగా మరియు సమర్థవంతంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని నిర్ధారించుకోవడానికి డ్రాట్ మాక్ఎక్సర్సైజ్ సమావేశాలను నిర్వహించి వారు చేపడుతున్న చర్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.అనంతపురం జిల్లా నందు ముందుగానే లైన్ డిపార్ట్మెంట్స్ కరవు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రూపొందించడం పట్ల ఎన్ డి ఆర్ ఎఫ్ తరఫున జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గతంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను గురించి సమావేశంలో పాల్గొన్న అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.పోలీసు శాఖలో ఎన్ డి ఆర్ ఎఫ్ లో 30 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని,ఆ శాఖలో అదనంగా సిబ్బందికి శిక్షణ అవసరమైతే అందించేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డి ఆర్ డి ఏ పి డి ఈశ్వరయ్య, హెచ్.ఎల్.సి ఎస్ ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి,ఏపీ ఎస్పీడీసీఎల్ ఏ డి ఈ రామకృష్ణ, పశు సంవర్ధక, ఫిషరీస్, ఆర్డబ్ల్యూఎస్, ప్రజా ఆరోగ్య, ఎన్ డి ఆర్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల అనుకూలంగా కూటమి ప్రభుత్వం పనితీరు

ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తాం

టిడిపి సీనియర్ నేత మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి



పులివెందుల : రాష్ట్ర ప్రజల ఆకాంక్షల అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, కొంతమంది వైసిపి నాయకులు సూపర్ సిక్స్ పథకాల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదు అని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ వైకాపా పార్టీ చనిపోయిన పార్టీని బతికించేందుకు కోసమే తాపత్రయ పడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు మాత్రమే అయిందని,సూపర్ సిక్స్ పథకాలపై కారు కూతలు కూయడం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మానుకుంటే రాజకీయ మనుగడా ఉంటుందని, సూపర్ సిక్స్ పథకాలు హామీ నెరవేర్చేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఇప్పటికే , గ్యాస్ పథకాన్ని అమల్లోకి తెచ్చా, 4000 రూపాయలు పెన్షన్ ఇస్తున్నాం, ఉగాదికి మహిళలకు ఫ్రీ బస్సు పథకం మరియు జూన్లో తల్లికి వందనం ఇచ్చేందుకు ప్రభుత్వం రెడీగా ఉందని,మరి కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో పథకాలన్నీ ప్రజలకు అందించేందుకు సిద్ధంగా చంద్రబాబునాయుడు ఉన్నారని, టిడిపి సీనియర్ నేత మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి తెలిపారు.

## శైలజ నాథ్ వైసీపీలో పార్టీలో చేరికను స్వాగతిస్తున్నాం...

కాంగ్రెస్ మండల కన్వీనర్ ఓబిరెడ్డి



గార్లదిన్నె : గార్లదిన్నె తాడేపల్లి లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసం వద్ద మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్. బండ్లపల్లి ప్రతాపరెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.గార్లదిన్నె మండల కేంద్రంలోని , వైయస్సార్ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఓబిరెడ్డి మాట్లాడుతూ.... శైలజ నాథ్ వెంటే మేము నడుస్తామని అన్నారు. ఆయన చేపట్టే కార్యక్రమాలను చురుగ్గా పాల్గొని విజయవంతం చేస్తామని ఓబి రెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గంలో శైలజనాథ్ చేరికతో వైసీపీ పార్టీ మరింత బలపడుతుందని భావిస్తున్నాము,కార్యకర్తల్లో గాని అభిమానుల్లో గాని కేరింతలు కొడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. గతంలో శైలజనాథ్ మంత్రిగాను,ఎమ్మెల్యేగాను పనిచేయడం జరిగింది.సింగనమల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించాడు. 2029 ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించుకొని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేస్తామని ఆయన కొనియాడారు.

## నగరపాలక సంస్థలో అవినీతి అనే పదం వినిపించకూడదు

నూతన కమిషనర్ బాల స్వామికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన నూతన కమిషనర్ బాలస్వామి

పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన



అనంతపురం అర్బన్, : అనంతపురం నగరపాలక సంస్థలో అవినీతి అనే పదం వినిపించకుండా చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన కమిషనర్ బాల స్వామికి సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ బాలస్వామి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. క్యాంపు కార్యాలయంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, అలాగే సిబ్బంది పనితీరు వంటి అంశాల గురించి చర్చించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల మీద సీరియస్ గా ఫోకస్ పెట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. నగరపాలక సంస్థలో అవినీతి మచ్చను తుడిచివేయాలని ఈ విషయంలో ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఖచ్చితంగా నగరపాలక సంస్థను రాష్ట్రంలో అగ్రగామిగా ఉంచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి తెలిపారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన, ఉమామహేశ్వర నాయుడు.

అనంతపురం : అనంతపురం జిల్లా,కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి,ఆహ్వానం మేరకు వారి సోదరుడు ఒంటెద్దు గోవింద్ రెడ్డి కుమారుడు హేమంత్ రెడ్డి వెడ్స్ సుస్మిత ల వివాహ మహోత్సవానికి అనంతపురం పట్టణంలోని కె .టి .ర్. ఫంక్షన్ హాల్లి లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లికళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు.మరియు జిల్లా కార్య నిర్వాహ కార్యదర్శి తలారి సత్యప్ప, పైడిపాటి రాము,డి .సి పల్లి నరేష్, వేణు, వేలూరు అనిల్, కొంగర తిమ్మప్ప,తదితరులు పాల్గొన్నారు...



# అంగన్వాడీ కేంద్రాల పనితీరు మారకపోతే చర్యలు తప్పవు

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక

ఐసిడిఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచుకోవాలని

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

కేంద్రాలు సమయానికి తెరవాలి, టీచర్లు ఉండాల్సిందే



అనంతపురం అర్బన్, : అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడి వనజా అక్కమ్మ, సీడీపీఓలు లలిత, ధనలక్ష్మి, సూపర్వైజర్లు కొండమ్మ, విష్ణు వర్ధిని, విజయలక్ష్మి, లీలావతి, ఝాన్సి, జయశ్రీ లు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఎన్ని అంగన్వాడీ భవనాలు ఉన్నాయి, అందులో ఎన్ని సొంత భవనాలు, ఎన్ని అద్దె భవనాలు, వాటికి ఎన్ని గ్రాంటులు వస్తున్నాయి, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో తన దృష్టికి వచ్చిన కొన్ని ఫిర్యాదుల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఏ మాత్రం సరిగాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలు సమయానికి ఓపెన్ చేయడం లేదన్నారు. కేంద్రాల్లో టీచర్లు ఉండకుండా ఆయాల మీద వదిలేసి వెళుతున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. కొన్ని కేంద్రాల్లో అంగన్ ఆయాలకు పనులు అప్పచెప్పి టీచర్లు రావడం లేదన్నారు. కోడిగుడ్లు, చిక్కీలు ఇతర ఆహార పదార్థాలు నాణ్యత ఎక్కడా చూడటం లేదన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలపై కొందరు దురుసు ప్రవర్తన కనిపిస్తోందని.. ఈ పద్ధతిలో కచ్చితంగా మార్పు రావాలన్నారు. ప్రభుత్వ అందించే సరుకులు సరైన మోతాదులో లబ్ధిదారులకు ఇవ్వాల్సిందేన్నారు. ఇక నుంచి వీటిలో మార్పు రాకపోతే చర్యలు కచ్చితంగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతినిత్యం అంగన్వాడీ కేంద్రాలను మీరు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు కచ్చితంగా ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కొత్త భవనాలకు స్థల సేకరణ, నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించండి

వేముల : వేముల మండల పరిధిలోని విద్యుత్ మరమ్మత్తులు కారణంగా అంతరాయం ఏర్పడుతోందని వాటికి ప్రజల సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఏఈ శ్రీనివాసులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా వారు మాట్లాడుతూ నేడు 08-02-2025 శనివారం కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9-00 గంటల నుంచి 12-00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో పూర్తిగా అన్ని పీడర్ లో విద్యుత్ సరఫరా విద్యుత్ నిలిపివేయడం జరుగుతుదని విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు .

## పురస్కార గ్రహీత కు ఆత్మీయ సన్మానం

అనంతపురం జిల్లా : గార్లదిన్నె మండలం, చేస్తున్న పని ని మరింత శ్రద్ధ గా చేస్తే మంచి పేరు సాధించగలరని" కాబట్టి చేసే పనిని త్రికరణ శుద్ధి గా చేయాలని గార్లదిన్న మండలం కోటంక గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని మణిమాల అన్నారు.ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందిన మర్తాడు కాంప్లెక్స్ సియంఆర్టి సంధ్యారాణి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమం మర్తాడు ప్రాథమిక పాఠశాల లో జరిగింది. ఈ కార్యక్రమంలో మర్తాడు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీ నరసు, రామకృష్ణ ఉపాధ్యాయులు వెంకటరమణ, వసుంధర, ఆదినరసమ్మ, సురేష్, షంషేర్ బాబా గ్రామప్రజలు, పాఠశాల ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీన మడకశిర ఎమ్మార్వో కార్యాలయంలో జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ.

-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, : ఈనెల 10వ తేదీన సోమవారం మడకశిర పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయము నందు జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మార్వో కార్యాలయం నందు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10.2.25 తేదీన (సోమవారం) పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, ఆర్డీవోలు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు.

## పార్టీ కుటుంబ సభ్యురాలిని పరామర్శించిన,ఉమామహేశ్వర నాయుడు.



అనంతపురం : అనంతపురం జిల్లా,కళ్యాణదుర్గం నియోజ కవర్గం, కంబదురు మండలం, మ(ద్రిమాకులపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి బంగారు గిరి ప్రసాద్ రెడ్డిలి తల్లి నాగరత్నమ్మ ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను అనంతపురం పట్టణంలో పరామర్శించి ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు జిల్లా కార్య నిర్వాహ కార్యదర్శి తలారి సత్యప్ప,పైడిపాటి రాము, డిసి పల్లి నరేష్, వేణు, కొంగర తిమ్మప్ప చౌదరి, వేలూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు...

## అంగనవాడి కి అర్హులైన అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాలలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిన.

-జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి సుధా వరలక్ష్మి.

పుట్టపర్తి, : అర్హులైన అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాలలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది అని అర్హులైన అభ్యర్థులందరూ హాజరు కావాలని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి సుధా వరలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ అంగనవాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, మరియు ఇంటర్వ్యూలుగా ఉన్న ఉద్యోగముల కొరకు నియమాకపు నోటిఫికేషన్ విడుదల చేయడం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది. 11 సిడిపి ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు 309 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. వివిధ కారణాల వలన 116 దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది.193 అభ్యర్థులకు ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆయా రెవెన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడును. మహిళా అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలు హాజరుకావాలన్నని ఖాళీగా ఉన్న పోస్ట్ వివరములు 10 అంగనవాడి కార్యకర్త 6 మినీ అంగన్వాడీ కార్యకర్త 64 సహాయకులు పై ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ మరియు బైపీసీ విద్యార్థులకు వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోగలరు.

విజయవాడ : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ మరియు బైపీసీ,విద్యార్థులకు వారి ప్రాక్టికల్ హాల్ టికెట్లు సదరు కాలేజీ లాగిన్‌లో మరియు వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచడమైనది. విద్యార్థులు తమ గత హాల్ టికెట్ నంబర్ లేదా ఐపీ ఈ,మార్చి 2025 హాల్ టికెట్ నంబర్ లేదా ఆధార్ నంబర్ మరియు పుట్టిన తేదీని సమర్పించడం ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదేవిధంగా మన మిత్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా విద్యా సేవల ఎంపికను ఎంచుకొని, గత హాల్ టికెట్ నంబర్ లేదా ఐపీ ఈ మార్చి 2025 హాల్ టికెట్ నంబర్ లేదా ఆధార్ నంబర్ మరియు పుట్టిన తేదీని నమోదు చేయడం ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## హోటల్స్ లో ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించాలి

బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

శ్రీనగర్ కాలనీలో ఈరి బాబు బిర్యానీ సెంటర్ ప్రారంభం

వ్యాపార రంగంలో యువత రాణించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష

అనంతపురం అర్బన్, : అనంతపురం నగరంలోని హోటల్స్ నిర్వాహకులు ఆహారం నాణ్యత విషయంలో కచ్చితంగా ప్రమాణాలు పాటించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న 80 ఫీట్ రోడ్ లో ఈరి బాబు బిర్యానీ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. నగరానికి చెందిన ఈశ్వర్, రితీష్ అనే యువకులు ఈ బిర్యాని సెంటర్ ఏర్పాటు చేశారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఈ కార్యక్రమానికి వెళ్లారు. బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన తర్వాత హోటల్ నిర్వాహకులకు కొన్ని సూచనలు చేశారు. వ్యాపార రంగంలో యువత రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు తినే తిండి విషయంలో నాణ్యత ఖచ్చితంగా ఉండాల్సిందేనని హోటళ్లలో పరిశుభ్రత కూడా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, కార్పొరేటర్ బాలాంజినేయులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరుపూటి రమణ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, సింగనమల దిసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత నాయకుడు నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి 286వ జయంతి మహోత్స వములను పురస్కరించుకొని శుక్రవారం గోడపత్రికలను అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఆహ్వాన పత్రిక కూడా జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టర్ వారికి జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన అస్వర్త నాయక్, జనరల్ సెక్రెటరీ ఎస్సి. బాలా నాయక్, కోశాధికారి బానోత్ చక్రే నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బాలాజీ నాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగా నాయక్, పూజారి రంగలాల్ నాయక్, ఎం.శివశంకర్ నాయక్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రినీ సందర్శించిన,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,శివప్రసాద్ యాదవ్.



అనంతపురం : అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఉన్న జిల్లా త్వరిత చికిత్స కేంద్రం డి ఈ ఐ సి నందు శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ శివప్రసాద్ యాదవ్ సందర్శించారు. ఆయనకు ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి, పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీవిద్య, డి ఈ ఐ సి మేనేజర్ రజిత 0 నుండి 18 ఏళ్ల వయస్సు గల పిల్లలకు అందించే వైద్య సదుపాయాల గురించి వివరించారు. పుట్టుకతో లోపాలు గల చిన్నారులకు గుండె సమస్య, పెదవిచీలికా, వంకర పాదాలు, చెవి ,కంటి ,విటమిన్ మానసిక లోపాలు ఉన్న పిల్లలకు శిక్షణ పొందిన వైద్యులచే ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి శ్రీ శివప్రసాద్ యాదవ్ జిల్లా జడ్జి మాట్లాడుతూ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు , పారా లీగల్ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల చే టీములను ఏర్పాటు చేసి అనంతపురం జిల్లాలో ఫిబ్రవరి నెలలో ఇంటింటి సర్వే నిర్వహించి విభిన్న సామర్థ్యం గల పిల్లలు, చిన్న వయసులోనే ఆరోగ్య లోపాలు గల పిల్లలను గుర్తించి వారికి డి ఈ ఐ సి కేంద్రం నందు ఉచితముగా వైద్య సేవలు అందేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. నారాయణస్వామి, పీడియాట్రిషన్ డాక్టర్ శ్రీవిద్య , మేనేజర్ రజిత , మెడికల్ ఆఫీసర్ జగదీష్ నాయక్ , మరియు ఇతర డీఈఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురంలో క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రామ్ ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ విజయవంతంగా పూర్తయ్యింది




అనంతపురం( : అనంతపురం, భారతదేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్, స్వస్తి మరియు గ్లోబల్ కన్సార్షియం ఆన్ క్లైమేట్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా అనంతపురం జిల్లాలో క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా అమలు చేసింది. ఈ కార్యక్రమం ముందంజలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలకు తీవ్ర వేడి ప్రభావాలను ఎదుర్కొనే నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో, ఫిబ్రవరి 3-4, 2025 మరియు ఫిబ్రవరి 6-7, 2025 తేదీల్లో 80 మంది మిడ్-లెవల్ హెల్త్ ప్రొవైడర్లు మరియు ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైవ్స్ కోసం రెండు విడతల్లో ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తయిన తర్వాత, ఈ ఆరోగ్య కార్యకర్తలు మరియు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు అందులో ముఖ్యంగా ఆశా కార్యకర్తలు మరియు అదనపు కోసం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. దీని ద్వారా, తీవ్ర వేడి సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం గ్రామీణ స్థాయిలో బలపడింది.




### ప్రధాన మరియు నిపుణుల ప్రస్తావన

అసిస్టెంట్ కలెక్టర్ బి. వినుత్న, క్లైమేట్-చేంజ్ అండ్ కమ్యూనిటీ ప్రిపేర్డ్నెస్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు సమాజంలో మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, క్లైమేట్ మార్పుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో వారికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ శిక్షణ పొందిన వారు తమ నేర్చుకున్న విషయాలను గ్రామ స్థాయిలో అమలు చేయాలని ఆమె ప్రోత్సహించారు. డాక్టర్ నారాయణ స్వామి,ప్రోగ్రామ్ ఆఫీసర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. శిక్షణా విధానం, మెటీరియల్స్ అధికంగా ప్రభావితం చేసినట్లు, పాల్గొన్న ఆరోగ్య కార్యకర్తలు గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లా ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు. స్వస్తి సంస్థలో క్లైమేట్ అండ్ హెల్త్ విభాగం లీడ్ నిమిషా హెరెరా నిమ్మగడ్డ గారు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లైమేట్ మార్పులను ఎదుర్కోవడంలో ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యం అని, ఈ వర్క్‌షాప్ అనుభవాలను పంచుకోవడానికి గొప్ప వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. స్వస్తి డైరెక్టర్ ఉమాశంకర్ కె, ప్రభుత్వ సహాయంతో 80 మంది క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ సిద్ధమయ్యారని వెల్లడించారు. తీవ్ర వేడి పరిస్థితుల్లో కమ్యూనిటీకి సేవలందించేందుకు ఈ శిక్షణ ఆరోగ్య కార్యకర్తలకు అత్యంత ఉపయోగకరంగా మారిందని తెలిపారు. గ్లోబల్ కన్సార్షియం సీనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డేనియల్ డి పైవా ఎం గారు, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉందని, అకడమిక్ సిద్ధాంతాలను సమాజంలో విజయవంతంగా అమలు చేయడం ద్వారా నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ముఖ్య నిపుణులు: బి. వినుత్న, అసిస్టెంట్ కలెక్టర్, అనంతపురం జిల్లా డాక్టర్ ఈ.బి దేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నారాయణ స్వామి, ప్రోగ్రామ్ ఆఫీసర్, నిమిషా హెరెరా నిమ్మగడ్డ, లీడ్, క్లైమేట్ హెల్త్ (స్వస్తి) ఉమాశంకర్ కె, డైరెక్టర్, స్వస్తి వేదిక టి, టెక్నికల్ స్పెషలిస్ట్ (స్వస్తి) తన్మయే, ప్రోగ్రామ్ అసోసియేట్ (స్వస్తి) పవిత్రా తోకమూరి, ఎవిడెన్స్ స్పెషలిస్ట్ (స్వస్తి) డేనియల్ డి పైవా ఎం, సీనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కేటీ, ఎమర్జెన్సీ మెడిసిన్ ఫిజీషియన్ మరియు ప్రోగ్రామ్ మేనేజర్ హన్నా వెయిన్‌స్టీన్, ఫెలో త్యాగరాజు, గంగాధర్, లు పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలి.

-నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలి.

-ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పై డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలి.

-హౌసింగ్ లేవట్లపై నియంత్రణ కలిగి ఉండాలి.

-జిల్లా కలెక్టర్,టీఎస్ చేతన్




పుట్టపర్తి, : నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారుల ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో లోని కోర్టు చాంబర్ నందు జిల్లాలోని శాసనసభ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో పి జి ఆర్ ఎస్, హౌసింగ్ లేఅవుట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ, నియోజకవర్గం అభివృద్ధిపై ప్రణాళికలు, నియోజకవర్గాలల, జి సి డి పి పి,వివిధ పాఠశాలల విలీనంపై, ఆర్ ఓ ఆర్, పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారధి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ దార్శనిక ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని, స్థానిక ప్రజాప్రతినిధులు సలహాలు తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్జీవో,లతో సమన్వయం చేసుకుని నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించాలి స్వర్ణాంధ్రఏ2047 ఇప్పటికే జిల్లా కార్యాచరణ ప్రణాళికను రూపొందించిన డేటాను బుక్ చేసి, నియోజకవర్గ విజన్ ప్రణాళికను రూపొందించడానికి పుస్తకం ఆధారంగా డేటాను సిద్ధం చేసుకోండి మీ మీ నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక లు అమలు చేయండి స్వర్ణాంధ్రఏ2047 పది సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. వ్యవసాయం అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవారంగం తదితర రంగాలపై వచ్చే వారం పి పిటి,తో రావాలని అధికారులు ఆదేశించారు కార్యాచరణ ప్రణాళికను సరిగ్గా ప్లాన్ చేయడం మరియు కార్యాచరణ ప్రణాళికను అర్థం చేసుకోవడం. వృద్ధి రేటులో 15% సాధించడానికి ప్రణాళిక అమలు చేయాలని పేర్కొన్నారు.నియోజకవర్గ బృందంలో ఎంపీడీఓ,లు, మున్సిపల్ కమిషనర్లు, లు మరియు సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ ఉంటారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కొరకు వారానికి ఒకసారి సంబంధిత నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు ఉదయం ఏడు గంటల సమయము నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. శాసనసభ నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు లేవట్లను సందర్శించాలని తెలిపారు. లేఔట్లలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆర్డీవోలు, హౌసింగ్ డిఈవోలు, ఎమ్మార్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు, నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు, ఆర్డీవోలు సంబంధిత గృహ నిర్మాణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు. అందరూ ఆర్డీవో,ల తదుపరి సమావేశంలో అన్ని గృహ సమస్యలను జాబితాలో సమర్పించాలి.ఇంటి స్థలం డేటా కేటగిరీ వారీగా ప్రొఫార్మా డేటా సేకరించబడిందా లేదా అనేది. లు షరతుల ఆధారంగా అన్ని డేటాను సరిగ్గా తనిఖీ చేసి ధ్రువీకరించాలి మరియు ఆ సమాచారం నియోజకవర్గాల వారీగా తదుపరి సమావేశానికి సమర్పించాలి.గిరిజన సంక్షేమం: కనెక్షన్ లేని గ్రామాల రోడ్లు బడ్జెట్ అంచనాలను సమర్పించాలి. మండలాలు మరియు నియోజకవర్గాల వారీగా అనుసంధానం లేని గ్రామ రోడ్ల సమాచారం మరియు ఆ సమాచార డేటాని గిరిజన సంక్షేమ అధికారికి అందజేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ అధికారి నిధులు కొరకు ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

### నివాస యూనిట్ల క్రమబద్ధీకరణ:

సమయం కోత 15-10-2019, మార్గదర్శకాలను అనుసరించండి మరియు విద్యుత్, రిజిస్ట్రేషన్, నీటి బిల్లు మరియు ఆస్తి బిల్లును సమర్పించాలి.మార్గదర్శకాల ప్రకారం మరియు ఆన్‌లైన్ ప్రాసెసింగ్ ఇంకా తెరవబడలేదు. పాఠశాలల హేతుబద్ధీకరణ పాఠశాలల హేతుబద్ధీకరణ సామాజిక అవసరాల ప్రయోజనం.పాఠశాల హేతుబద్ధీకరణ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేయవలసిన బాధ్యత నియోజకవర్గ ప్రత్యేక అధికారులపై ఉందని తెలిపారు. పిజిఆర్ ఎస్ వినతులను నాణ్యమైన వినతలు గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పోక్సో, బాల్య వివాహాలు , మానవ హక్కుల గురించి, నియోజకవర్గ స్థాయిలోనే మీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ ప్రత్యేక అధికారి శర్మ, పెనుగొండ నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఆనంద్, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారి సువర్ణ, ధర్మవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి మహేష్, డి ఆర్ డి పి డి నరసయ్య, డిఇఓ క్రిష్టప్ప, హౌసింగ్ ఫీడి, వెంకటనారాయణ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలి.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజుని కోరిన పార్లమెంట్ సభ్యులు, అంబికా లక్ష్మీనారాయణ.



అనంతపురం : కేంద్ర భారత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజుని శుక్రవారం ఎంపీల బృందంతో కలిసి, మన అనంతపురం జిల్లాకు సంబంధించిన కీలక సమస్యలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ సందర్భంగా దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే రెండో జిల్లా అనంతపురం కావడంతో, ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని, అలాగే ఈ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించే అవకాశం కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## నిరుద్యోగభృతి చెల్లించాలి :సాకే నరేష్ డిమాండ్




అనంతపురం, : బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు అదేవిధంగా ఎన్నికల హామీలో నిరుద్యోగులకు నెలకు 3 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం 8నెలలు కావొస్తున్నా దాని ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 2.30లక్షల మంది డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ ఇతర కోర్సులు పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు వీరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్ లు తీసుకుంటున్నారు, ఉద్యోగ నోటిఫికేషన్లు లేక వలసలు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరరం జనవరి 1 న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని చెప్పి డ్రాఫ్ట్ క్యాలెండరు పేరుతో లీకులిచ్చి నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం 30 శాతం పెరిగి దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఇప్పటికైనా నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే నిరుద్యోగుల సత్తా చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ వసీంను కలసిన కమిషనర్ బాలస్వామి

అనంతపురం, నగరపాలక సంస్థ, : నగర మేయర్ మహమ్మద్ వసీం ను కమిషనర్ బాలాస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన బాలాస్వామి శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీంను కలసి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర అభిరుద్ధికి కృషి చేయాలని, తమ పాలకవర్గం సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## లంచం ఇవ్వకపోతే పనిచేయమంటున్న వీఆర్వోలు

లింగాల : లింగాల మండలం లింగాల ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు ప్రజలకు ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా కూడా కనీసం 100 నుంచి 500 రూపాయలు డబ్బులు ఇవ్వకపోతే ఎటువంటి సర్టిఫికెట్ కానీ ఎటువంటి సంతకాలు కానీ ఎమ్మార్వో సీలు గాని వేయమంటున్న అధికారులు. క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలి అన్న వారికి డబ్బులు ఇవ్వాల్సిందే డబ్బులు ఇవ్వకపోతే రెండు రోజుల నుండి ఐదు రోజుల వరకు టైం పడుతుందని వారు ప్రజలను డిమాండ్ చేస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో పెద్ద వైరల్ అవుతుంది. పై అధికారులు ఎవరు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి ఈ లంచం అనే వ్యవస్థను లేకుండా చేయాలని లింగాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీతో భేటీ అయిన సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి పయ్యావుల కేశవ.



విజయవాడ : సచివాలయానికి చేరుకున్న సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి స్వాగతం పలికిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో భేటీ అయిన సీఎం చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్ పై చర్చ, ఏపీలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చర్చించనున్న సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్.

## బి.సి,ఏ. బి. డి ఇ,మరియు ఈ.బి.సి,కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ మరియు క్షత్రియ) కులాలు సబ్సిడీ రుణాల గడువు పొడిగింపు.

అనంతపురం : జిల్లా కలెక్టర్, అనంతపురం వారి ఉత్తర్వులు మేరకు, అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న బి.సి (ఏ. బి. డి ఇ ) మరియు ఈ.బి.సి (కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ మరియు క్షత్రియ) కులాలు వారు సబ్సిడీ రుణాల కొరకు ఆన్లైన్ పోర్టల్ అయినా నందు దరఖాస్తు చేసుకోనుటకు ఈ నెల అనగా తేది: 12-02-2025 వరకు పొడగించడం జరిగినది. ఈ అవకాశము నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. కావున మరింత సమాచారము కొరకు వార్డు సచివాలయం లేదా నగరపాలక సంస్థ, కార్యాలయంలో మెప్మా విభాగం నందు సంప్రదించవచ్చు అని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు.

## భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు బంగారు పళ్ళెం ని సమర్పించిన జేసీ కుటుంబం

శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జెసి కుటుంబం ఆధ్వర్యంలో భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు మరియు బంగారు పళ్ళెం ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెసి దివాకర్ రెడ్డి , మాజీ మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి దంపతులు , జెసి పవన్ రెడ్డి దంపతులు, శ్రీ జెసి అష్మిత్ రెడ్డి దంపతులు మరియు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు అనుచరులతో పాల్గొన్నారు.



# జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి

## రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, : రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆదోని వద్ద నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కౌతాళం, ఆదోని మండలాలలోని ఎరిగేరి, కుప్పగల్ గ్రామాల్లో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, పెద్దకడబూరు మండలంలోని గవిగట్టు గ్రామంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కకోసిగి మండలం ఇరంగల్ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, ఆదోని మండలం కడితోట గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, హాలహర్వి మండలం సాకిబండ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం సమీపంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్ ల పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు.. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి భూ సేకరణ,ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆదోని డివిజన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్స్ ప్రాజెక్ట్స్ 201, 207 లను మే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు...



## కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



అనంతపురం జిల్లా పామిడి :పామిడి మండలంలోని గజరంపల్లి గ్రామ సర్పంచ్ అచ్చన్న గాయపడిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి స్పందించి ఆ గ్రామానికి వెళ్లి సర్పంచ్ అచ్చన్నని పరామర్శించింది. అలాగే పామిడి పంచాయతీ పరిధిలోని పి. కొత్తపల్లి గ్రామంలోని వైసీపీ నాయకుడు ఎమ్.ఎచ్ .రామచంద్రారెడ్డి ఆటో ప్రమాదంతో గాయపడి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ సన్రై హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న రామచంద్రారెడ్డిని పరామర్శించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మన పార్టీ దిగ్విజయముగా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మాయమాటల చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంని వారు చేసిన తప్పుడు హామీల వాగ్దానాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వం గద్దె దింపాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కత్రిమల చెన్నకేశవరెడ్డి, గజరాంపల్లి దేవేంద్ర యాదవ్, సర్పంచులు రామ్మోహన్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి ,నారాయణస్వామి, నరసింహ, సొరకాయల పేట నగేష్ యాదవ్, బెనకల రామిరెడ్డి, కాసిం, నక్క నారాయణరెడ్డి, వెంకట్రాం రెడ్డి, రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.



## సుందరవల్లి అమ్మ మరణం తీరని లోటు : శ్రీ సత్య సాయి సేవ సమితి



గోరంట్ల : శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మండలాలలో అనేక పేద విద్యార్థుల ఆకలి తీరుస్తూ ఒంటరి మహిళలు వికలాంగుల జీవితాలలో వెలుగులు నింపుతూ పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయి బాబా అడుగుజాడలలో నడుస్తూ అందరికీ అమ్మగా సుపరిచితమైన సుందరవల్లి. మధురై క్యాన్సర్ ఆసుపత్రిలో శివైక్యం చెందినారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రశాంతి గ్రామమునందు శ్రీ సత్యసాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం శ్రీ సత్య సాయి టైలరింగ్ సెంటర్ నందు గోరంట్ల .వారి ఆత్మకు శాంతి కలగాలని నిర్వాహకులు శ్రీ దేవాంగ జగదీశ్వర ఆధ్వర్యంలో మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్వేత. సునీత. రామకృష్ణ. సులోచన. హేమ.ఎర్రిస్వామి.నరేష్. ప్రేధర్. తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలీలకు శ్రీ భద్రావతి, శ్రీ భావన రుషింద్రుల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో శ్రీ భద్రావతి, శ్రీ భావన రుషింద్రుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలోని పద్మశాలీలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో యముడిని ఎదిరించి శివుని అనుగ్రహంతో చిరంజీవి అయిన శ్రీ మార్కండేయ స్వామి వంశంలో జన్మించిన పద్మశాలీయులు ఎంతో నిష్టాగరిష్టతో 3 రోజులపాటు జరుపుకునే వివిధ ఉత్సవాలలో మరీ ముఖ్యంగా ఫిబ్రవరి 7వ తేదీ జరుగుతున్న కళ్యాణోత్సవంలో తాను ముందుగా నిర్ణయించబడిన ప్రభుత్వ కార్యక్రమాలు ఉండటం వలన ఇంతటి బృహత్ కార్యక్రమంలో పాల్గొనలేకపోతున్నందుకు ఆయన చింతించారు. పద్మశాలీయులు చేపట్టిన ఈ మహోత్తర కార్యక్రమం ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా భక్తిశ్రద్ధలతో జరగాలని, రాబోవు 60వ కళ్యాణ మహోత్స వమునకు తాను తప్పకుండా వారందరితో కలిసి పాల్గొంటానని హామీ ఇచ్చారు. పద్మశాలీయులందరికీ శ్రీ భద్రావతి,భావనా రుషీంద్రుల వారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మంత్రిగారి తరపున మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, సాకే ఓబులేష్, జింక రామాంజనేయులు, పోతుకుంట అంగజాల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు తీర్చడానికి గ్రీవెన్స్ కార్యక్రమం : మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల జిల్లా : నంద్యాల .... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ప్రతి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కరించడానికి గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడును కాబట్టి నంద్యాల ప్రజలు నంద్యాల చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను స్వయంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తెలియజేసి వారి సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేయడం అయినది.

## జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి

### అన్ని ప్రభుత్వ సెక్టార్ల లబ్దిదారులకు విరివిగా రుణాలు అందించండి

### జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




నంద్యాల, : జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. స్వార్ధాన్ని విడనాడి సహాయం చేయాలన్న సత్సంకల్పంతో నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని ప్రభుత్వ రంగాల యూనిట్లకు రుణాలు అందజేసి పేదరిక నిర్మూలనకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. సప్త నదుల సంగమం సంగమేశ్వరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో సాగునీటి కాలువల కింద 5.97 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు అవసరమైన సమయంలో జాప్యం చేయకుండా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. గోదావరి జలాలను కూడా కృష్ణా నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్జూర, ఆవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. జిల్లాలో 48 చెంచుగూడాలలో పదివేల మంది గిరిజనులు నివాసం ఉంటున్నారని పీఎం జన్మన్ కింద 527 గృహాలు నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఏజెన్సీలు ముందుకు రావాలని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎం సూర్య గారు పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21 పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.



## ఫలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి

- డోలా-పోలాకి-నౌపడ (డీఎన్పీ) రోడ్డు విస్తరణకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఆమోదం
- 56 కిలోమీటర్ల విస్తరణ పనులకు రూ.103.20 కోట్లు కోటాయించిన కేంద్రం
- ఆంపురం - ఘతిమికుండాపురం మధ్య 11 కిలోమీటర్ల అభివృద్ధికి 23 కోట్లు కేటాయింపు
- నరసన్నపేట, టెక్కలి, పలాస నియోజకవర్గాలకు ఎంతో ప్రయోజనకరం
- ఉద్దానం - సముద్ర తీరం - జాతీయ రహదారి మధ్య బలమ్మెన అనుసంధానం



శ్రీకాకుళం : జిల్లాలో మరో కీలక రోడ్డు ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో ఉద్దానం - సముద్ర తీరప్రాంతం - జాతీయ రహదారి మధ్య బలమ్మెన అనుసంధానం ఏర్పడనుంది. జిల్లాలోని కీలకమైన నరసన్నపేట - టెక్కలి - పలాస నియోజకవర్గాల మధ్య విస్తరించి ఉన్న డోలా - పోలాకి - నౌపడ రోడ్డును విస్తరించాలని ఆయన వివిధ సందర్భాల్లో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు.. డీఎన్పీ రోడ్డును 16వ నంబర్ జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా నిధులు మంజూరు చేయడంతో పాటు 67 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులకు రూ.126.20 కోట్లు కేటాయించింది. జాతీయ రోడ్డు నిర్మాణ నిధుల నుంచి వీటిని మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తయిన 24 నెలల్లోగా పనులు పూర్తి చేయాలని నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఈ డిమాండ్ కార్యరూపం దాల్చడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### డబుల్ ఇంజన్ సర్కార్ కు నిదర్శనం..

జిల్లాలోని డోలా - పోలాకి - నౌపడ రోడ్డు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరుపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు ఇచ్చిన మరో ప్రధానమైన హామీ నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు. నిర్మాణాలు పూర్తయితే.. జిల్లాకు మరో మణిహారంగా నిలువనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూలపేట పోర్టు, సమీపంలోనే మరో ఎయిర్ పోర్ట్ రానున్న నేపథ్యంలో ఈ రోడ్డు ఎంతో కీలకంగా మారనుందని తెలిపారు. ఉద్దానం వాసులు, మత్స్యకారులకు రవాణా సదుపాయాలు మెరుగు పడటంతో పాటు వారి ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించి, ఆదాయ మార్గాలను మెరుగు పరచవచ్చని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వ డబుల్ ఇంజన్ సర్కార్ కు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. దీనికి మద్దతుగా నిలిచిన కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఈఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైఎస్ షర్మిల సంచలన ప్రెస్ మీట్..

## జగన్ గురించి నిర్ఘాంతపోయే విషయాలు వెల్లడి..




విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి ఇటీవల రాజీనామా చేసిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ని కలిసి అనేక అంశాలు చర్చించినట్లు ఆమె తెలిపారు. తనపై అన్న జగన్ చేసిన కుట్రలు సాయిరెడ్డి చెప్తుంటే విని కన్నీళ్లు పెట్టుకున్నట్లు షర్మిల వెల్లడించారు. జగన్ తనపై చేసిన అరాచకాలు, తన క్యారెక్టర్‌ను కించపరిచేలా చేయించిన వ్యాఖ్యలు తెలుసుకుని నిర్ఘాంతపోయినట్లు చెప్పుకొచ్చారు. చట్టప్రకారం తనకు రావాల్సిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులను జగన్ ఎలా దోచేయాలని చూశారో తెలిసి తీవ్ర మనోవేదనకు గురైనట్లు షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల మాట్లాడుతూ.. "విజయసాయిరెడ్డిని కలిసి చాలా అంశాలు మాట్లాడాం. జగన్ మోహన్ రెడ్డి వల్ల పడిన ఇబ్బందుల గురించి ఆయన చెప్పారు. సాయిరెడ్డి అనేక విషయాలు చెప్పినప్పటికీ నేను కేవలం నా బిడ్డలకు సంబంధించిన విషయాలు మాత్రమే చెబుతున్నా. వైఎస్ ఆస్తులకు సంబంధించి షేర్స్ తనకే చెందాలంటూ జగన్.. నాపై, తల్లి విజయలక్ష్మిపై కేసు వేశారు. అందుకే ఆస్తుల గురించి వైఎస్ ఆనాడు అన్న మాటలు గతంలో మీడియాకు చెప్పా. అప్పుడు విజయసాయిరెడ్డితో జగనే ప్రెస్ మీట్ పెట్టించి నా మాటలు అబద్ధాలని చెప్పించారు. ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అబద్ధమని మా అమ్మ విజయలక్ష్మి లేఖ రాసి మరీ చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారంట. ఆయన అంగీకరించకుంటే సుబ్బారెడ్డితో మాట్లాడించారు. అనంతరం జగన్ మళ్లీ విజయసాయిరెడ్డిని పిలిపించారు. 40 నిమిషాలపాటు జగనే స్వయంగా విజయసాయిరెడ్డికి డిక్టేట్ చేశారంట. ఎలా చెప్పాలి, నాపై ఏం మాట్లాడలో ఆయనే మొత్తం వివరించారంట. ఆ తర్వాత సాయిరెడ్డి ప్రెస్ మీట్ పెట్టకపోవడంతో జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారంట. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిరెడ్డిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుందని.. వదిలేయండని సాయిరెడ్డి చెప్పినా జగన్ ఊరుకోలేదట. ఏ అబద్ధాలు ఎలా చెప్పాలో జగన్ చెబితే విజయసాయి రెడ్డి రాసుకున్నారంట. ఈ విషయాలను విజయసాయి రెడ్డే నాకు స్వయంగా చెప్పారు. ఇవన్నీ పల్లు పోకుండా సాయిరెడ్డి చెప్పిన మాటలే. ఈ విషయాలు విని నా కళ్ల వెంట నీళ్లు వచ్చాయి. ఇదీ జగన్ మోహన్ రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్. వైఎస్ బిడ్డ, తోడబుట్టిన చెల్లి అని కూడా చూడకుండా జగన్ దిగజారిపోయి వ్యవహరించారు. నా క్యారెక్టర్‌పై ఇంత నీచంగా మాట్లాడించారు. ఇటీవల ఆయన క్యారెక్టర్ గురించి పెద్దపెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏంటో జగన్ మరచిపోయారు. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని ఇంత కుట్రలు చేశారు. జగన్, అతని భార్య బైబిల్ ముందు కూర్చుని ఎంత దిగజారిపోయారో ఆలోచన చేయాలి. నా పిల్లలకు మీ ముఖం చూపించే ధైర్యం ఉందా?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

## కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామికి 900 గ్రాముల బంగారు నామమును సమర్పించిన భాషా దంపతులు





అనంతపురం జిల్లా గుంతకల్ :- అనంతపురం జిల్లా గుంతకల్ శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురం శుక్రవారం అనంతపురం టౌన్ వాస్తవ్యులు శ్రీమతి రజియా ఎస్ భాషా దంపతుల వారు దాదాపు 8 లక్షలు(90గ్రాములు )రూపాయలు విలువ చేయు బంగారు నామమును దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు శ్రీ కె. అనంతచార్యులు వారి ద్వారా శ్రీ స్వామి వారి రోజు వారి అలంకరణ నిమిత్తం దేవస్థానం అధికారులకు సమర్పించి యున్నారు.. గతంలో దాత శ్రీ స్వామి వారి దర్శించి, తలచిన ప్రతి కార్యము సంపూర్ణముగా నెరవేర్చినందులకు సమర్పించారు.

## ఫలితాలకు ముందురోజు కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసులు

### తమ పార్టీ అభ్యర్థులకు బీజేపీ ఎరవేస్తోందని కేజ్రీవాల్ ఆరోపణ

### ఎల్జీ ఆదేశాలతో విచారణ జరుపుతున్న ఏసీబీ

### ఆరోపణలకు ఆధారాలు చూపాలంటూ నోటీసుల్లో పేర్కొన్న ఏసీబీ




ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. రేపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ స్పందిస్తూ విచారణ జరపాలని ఆదేశించారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ ప్రారంభించిన ఏసీబీ, ఆయనకు నోటీసులను పంపింది. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. పార్టీ మారేందుకు పదహారు మంది ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీజేపీ లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ఏసీబీ ప్రస్తావించింది. ఆ ట్వీట్ మీరే చేశారా? అని కేజ్రీవాల్‌ను ప్రశ్నించింది. ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది ఫోన్ కాల్ అందుకున్న ఆ పదహారు మంది అభ్యర్థులు ఎవరు? వారి ఫోన్ నెంబర్లు ఏమిటి? వారికి ఏ నెంబర్ల నుండి ఫోన్లు వచ్చాయి? వంటి వివరాలను అందజేయాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఢిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందున చట్టపరంగా చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ప్రశ్నించింది. ఇదిలా ఉండగా, ఏసీబీ అధికారుల బృందం ఢిల్లీలోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి విచారణ నిమిత్తం వెళ్లింది. కేజ్రీవాల్ నివాసానికి ఏసీబీ అధికారులు రావడాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు నిరసించారు. ఏసీబీ అధికారులు లోనికి వెళ్లకుండా అడ్డుకోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# చేయూత మహిళా మార్ట్ ఏమైంది ఎందుకు మూత పడింది మీడియా ద్వారా ఆరా తీసిన సిపిఐ నాయకులు సాకారామకృష్ణ.



కాకినాడ జిల్లా : యు కొత్తపల్లి మండలం,, మహిళ చేయూతకై గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర లోనే మొట్టమొదటి ప్రొజెక్టర్ గాకోటి యాభై లక్షలతో ఉప్పాడ అమినాబద్ లో రెండువందల మహిళా సంఘాలు స్వయం సముయోచిత ఆలోచనతో మహిళా మార్ట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ ప్రొజెక్ట్ ద్వారా తక్కువ ధరలకే అన్ని వస్తువులు దొరకడమే కాకుండా అనేక మంది యువతీ యువకులకు ఈ మార్ట్ ఉపాధి కూడా లభించేది 20లక్షల సరుకులు తో ప్రారంభం అయిన ఈ మార్ట్ తక్కువ కాలంలో యాభై లక్షలు వరకు సేల్స్ పెరిగింది ఏమైయిందో ఏమో ఒక్కసారిగా నష్టాలో నడుస్తుందని మూసివేయడంజరిగింది నష్టలు ఎలా వచ్చింది ఎందుకువచ్చించి ఎవరి వలన వచ్చింది అనేదే సస్పెన్స్ అధికారులను అడుగుతుంటే అందరు సఖాహేరులమే అంటున్నారు గాని రెయ్య ముళ్లు విషయం బయట పెట్టడం లేదు ఈవిషయంలో సిపిఐ నాయకులు అధికారులను ఆరా తీసే పనిలో పడ్డామని ఖచ్చితంగా ఈ ప్రొజెక్టర్ ను నష్టాలు బాట పట్టించిన వారిని వదిలే ప్రసక్తే లేదని సంబందిత జిల్లా అధికారులను కలుస్తామనిమీడి ద్వారా ద్వారా తెలిపారు కార్యక్రమంలో తిరుమల గోపాల్ రెడ్డి, డి వీరబ్రహ్మ ప్రసాద్ , పేపకాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 9 నుండి పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలో జ్ఞాన చైతన్య మహాసభలు




కాకినాడ జిల్లా : పిఠాపురంలోని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు ఫిబ్రవరి 9,10,11 వ తేదీల్లో 97 వ వార్షిక జ్ఞాన చైతన్య మహాసభలు నిర్వహిస్తున్నట్లు పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు తెలిపారు. శుక్రవారం పిఠాపురం కాకినాడ రోడ్డు నందలి పీఠం ప్రధాన ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో సూరిబాబు మాట్లాడుతూ మానవత్వమే మతమని, మానవ త్వమే ఈశ్వరత్వం అని చాటుతూ మతాతీత ఆధునిక మానవతా దేవాలయంగా వెలుగొందుతున్న పీఠం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని వెల్లడించారు. పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అధ్యక్షతన వార్షిక జ్ఞాన చైతన్య మహాసభలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. మూడు రోజు లపాటు నిర్వహించే ఈ సభల్లో దేశ విదేశాల నుండి సుమారు 36 వేల మంది సభ్యులు పాల్గొంటారని తెలి పారు. సభల్లో పాల్గొనే సభ్యులకు పీఠం వద్ద భోజన సదుపాయం ఏర్పాటు చేసామని అన్నారు. పీఠాధి పతి ఉమర్ ఆలీషా మాట్లాడుతూ 1472 వ సంవత్సరంలో స్థాపించ బడిన ఈ పీఠం గత 553 సంవత్సర ములుగా ఆర్ష సూఫీ వేదాంత సారాన్ని ఏకత్వ రూపంగా ప్రబోధి స్తోందని అన్నారు. క్రీ. శ.1928 నుండి పంచమ పీఠాధిపతి నిర్వాణా నంతరం ,ప్రతీ ఏటా పవిత్ర మాఘ మాసం శుక్ల పక్షం నందు మూడు రోజులు పాటు తాత్విక విజ్ఞానాన్ని సాధారణ మానవునికి ,సామ్రాజ్య నేతలకు బోధిస్తూ మహా సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల,మత, జాతి వర్ణ, లింగ, వర్గ తారతమ్యాలు లేని ,సర్వ మానవ సమానత్వం కోసం అందరికీ ఆచరణ యోగ్యమైన తత్వాన్ని బోధిస్తున్న విద్యా కేంద్రం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మధుసూధనరావు, అశోక్, పిఠాపురం సీఐ శ్రీనివాస్, ఎస్ ఐ, జాన్ భాషా, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎన్ టివి, వర్మ, పింగళి ఆనంద్, ఏవీవి సత్యనారాయణ, మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ లో తెలుగుదేశం పార్టీ ఏ పి అధికార పతినిది మాజీ వర్మఆధీనంలో హెూరు ఎత్తు తున



ప్రచారం ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎలక్షన్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద నారాయణ మరియు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ గారు విరవాడ, కోలంక, చెందుర్తి మరియు యండపల్లి గ్రామాల్లో గల పట్టభద్రుల ఓటర్ నీ డోర్ టు డోర్ వెళ్లి కలవడం జరిగింది. అదేవిధంగా సచివాలయ సిబ్బంది, స్కూల్స్ లో ఉన్న టీచర్స్ ని కూడా కలిసి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ కలిసి బలపరిచిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బిజెపి నాయకులు, మరియు వాసిరెడ్డి ఏసు దాసు, సకమల్ల గంగాధరు, కోలారాజు, చిన్న, కందా శేషగిరి, రాంబాబు ఎలుబండి బాబులు, మడికి ప్రసాద్, గణేష్ , నాగేంద్ర అప్పలస్వామి మరియు ఇతర నాయకులు అధిక సంఖ్యల్లో పాల్గొనడం జరిగింది.

# నిర్భయమైన నాస్తికవాది డాక్టర్ జయగోపాల్ ప్రథమ వర్ధంతి సభ ఫిబ్రవరి 9న.




విశాఖపట్నం :ఆరిలోవ : ప్రసిద్ధ హేతువాది, సామాజిక ఉద్యమకారుడు, రచయిత భారతదేశంలోని మతపరమైన అంధ విశ్వాసాలను సవాలు చేసిన నాస్తిక వాది, భారత నాస్తిక సమాజం మరియు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ల వ్యవస్థాపకులు డాక్టర్ జయ గోపాల్ ప్రథమ వర్ధంతిని ఈనెల తొమ్మిదో తేదీన ఉదయం 9:30 నిమిషాలకు పౌర గ్రంథాలయం లో నిర్వహిస్తున్నట్లు భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ నాయకులు టి.శ్రీరామమూర్తి మరియు జె.రవి ఆరిలోవలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు. బాల్యం దశ నుండి సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను ఆచార సంప్రదాయాలను వ్యతిరేకించిన జయ గోపాల్ అంతర్జాతీయ స్థాయి నాయకులని, ఆయన చేసిన సేవలకు అనేక సంస్థలు అవార్డులు కూడా ఇచ్చాయన్నారు, అతని ధైర్యం, మేధో ధైర్యం, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా నిలదొక్కుకున్న తీరు పదిమందికి ఆదర్శం అన్నారు. డాక్టర్ జయ గోపాల్ చిన్నతనంలోనే అనేక మత గ్రంథాలను విశ్లేషించిన మేధావి అని, పెరియార్ ఈవి రామసామి, అంబేద్కర్, రాబర్ట్ గ్రీన్ ఇంగర్సాల్ వంటి ప్రముఖులు ఆయనకు ఆదర్శమని, వారు కొనసాగించిన సామాజిక పోరాటం, ప్రతిపాదించిన న్యాయ సిద్ధాంతాలు సమాజంలో ఉన్న అన్యాయాలకు కులం, మతం అంటరానితనాలకి వ్యతిరేకంగా నిలబడే మార్గ దర్శకత్వాన్ని జయ గోపాల్ కు కడవరకు అందించాయన్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా రైటర్స్ అకాడమీ చైర్మన్, ఉత్తరాంధ్ర సంస్థ కన్వీనర్, లీడర్ దినపత్రిక ఎడిటర్ రమణమూర్తి , మరియు ప్రముఖ విప్లవ కవి కుమారుడు ఉదయ్ భాస్కర్ హాజరవుతారని వక్తలుగా భారత నాస్తిక సమాజం నాయకులు సాయిని నరేందర్, టి శ్రీరామ్మూర్తి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ నాయకులు వేదాంత మౌర్య మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా జయ గోపాల్ మీద రాసిన పాటను విడుదల చేయనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ కన్వీనర్ రాజా, సంతోష్, సునీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మాలలు అంబేడ్కరీయులు, మానవతావాదులు

**ఎస్సీల వర్గీకరణపై ఆందోళన...!**
**న్యాయపరమైన హక్కుల కోసం పోరాడటమే మా ధ్యేయం.**
**ఎస్సీల వర్గీకరణ, దళితుల హక్కులు, రిజర్వేషన్ భవిష్యత్‌పై తీవ్ర వ్యాఖ్యలు.**
**మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి భాగం గోపాలరావు.**




విశాఖపట్నం : 2000 ల సం "లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలను ఎ , బి , సి , డి లుగా విభజించారని, అయితే 2004లో సుప్రీంకోర్టు ఈ వర్గీకరణ చెల్లదని తేల్చి చెప్పిందని గోపాలరావు గుర్తు చేశారు. కానీ 2024లో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి వైవి. చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ "రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చు" అని సూచించడం ప్రశ్నార్థకమని అన్నారు. "గతంలో ఇదే కోర్టు వర్గీకరణను రద్దు చేస్తే, ఇప్పుడు మారిన తీర్పుకు అసలు కారణం ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు. సమాజంలో కొందరు మాలలను 'సామాజిక స్మగ్లర్లు' గా దుష్ప్రచారం చేస్తున్నారు" అని విమర్శించారు. దళితులపై దాడుల పెరుగుదల గత ప్రభుత్వ హయాంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు జరిగినా, బాధితులకు న్యాయం జరగలేదని మాల మహానాడు ఆరోపించింది. "ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నారు. కార్పొరేషన్లు నిర్వీర్యం అయిపోయాయి. బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయినా ఎస్సీ నేతలు మౌనం వహించడం దురదృష్టకరం" అని గోపాలరావు వ్యాఖ్యానించారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, దళితులపై దాడి నాలుగు మంది సాక్షుల సమక్షంలో జరిగితేనే అట్రాసిటీ చట్టం వర్తిస్తుందని పేర్కొనడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "ఒక వ్యక్తిపై దాడి చేసే ముందు దాడిచేసేవాడు సాక్షులను పిలుస్తాడా" ఇలాంటి తీర్పుల వల్ల దళితులపై దాడులకు పెరుగుదల ఉంటే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ, రిజర్వేషన్ భవిష్యత్‌పై హెచ్చరిక ప్రభుత్వ రంగ సంస్థలను 90 శాతం వరకు ప్రైవేటీకరించడంతో రిజర్వేషన్ భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని మాల మహానాడు హెచ్చరించింది. రిజర్వేషన్ కాపాడుకోవడం కోసం మాత్రమే కాకుండా, రాజకీయాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. మనువాద, మతోన్మాద శక్తుల చేతుల్లో ఆటబొమ్మలుగా మారొద్దు" అని గోపాలరావు తెలిపారు.

**మాలలకు మేలుకొలుపు పిలుపు...!**

భవిష్యత్తులో రిజర్వేషన్ నిలిపివేయబడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కాబట్టి నిద్రమత్తు వదిలి మేలుకోవాలి. సమానత్వం, హక్కుల కోసం దళితులంతా ఐక్యంగా పోరాడాలి, అని మాల మహానాడు ప్రకటించింది.

# సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థి కుమారి ఎస్ పల్లవికి జాతీయ క్రీడలలో బంగారు పతకం లభించింది.







విజయనగరం: సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కుమారి. ఎస్. పల్లవి ఇటీవల జరిగిన 38 వ జాతీయ క్రీడలలో వెయిట్ లిఫ్టింగ్ లో 71 కేజీల విభాగంలో లో క్లీన్ మరియు జర్క్ 118 కేజీలు, స్నాచ్ 94 కేజీలు మొత్తం 212 కేజీలు వెయిట్ ఎత్తి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల లో పల్లవిని మరియు కోచ్ శ్రీ చల్ల రాము ను కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సి లక్ష్మి గారు, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ డాక్టర్ కేశలి అప్పా రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లవికి వెయిట్ లిఫ్టింగ్ చేసేటప్పుడు వాడే బూట్ ను ఇచ్చి మరియు ప్రతి నెల ఆ అమ్మాయికి డైట్ కోసం నగదు సహాయం కూడా చేయనున్నట్లు ఝాన్సి లక్ష్మి గారు చెప్పారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లవి కృషి పట్టుదల మరియు అంకిత భావము ఈ విజయానికి కారణమని, ఇంకా అంతర్జాతీయ స్థాయిలో మంచి ఖ్యాతి గడించాలని, పల్లవి అంటేనే పతకాల పంట అని, చల్ల రాము గారి ట్రైనింగు లో పల్లవి ఇంకా రాణిస్తుందని, ఆ అమ్మాయికి ఏటువంటి సహాయం అయిన చెయ్యడానికి సిద్ధం గా వున్నామని అన్నారు. ఇటు విజయనగరం జిల్లాకు, అటు రాష్ట్రానికి ఖ్యాతిని ఆర్జించిన పల్లవిని చూసి గర్వంగా వున్నదని అన్నారు. శశి భూషణ రావు మాట్లాడుతూ పల్లవి నీ చూసి విద్యార్థులు స్ఫూర్తి నీ పొందాలని, నిరంతర సాధన ఏ లక్ష్యం సాధించడానికి అవసరం అని అన్నారు. ప్పా రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ దొరికిన అవకాశాన్ని అంది పుచ్చుకుని పల్లవిలా తయారు కావాలని అప్పుడు అందరూ సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా వుంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి అధ్యక్షత వహించగా ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ఒక వ్యక్తి మృతి ..




గజపతినగరం:: ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అనారోగ్యంతో బాధపడుతున్న మెంటాడ మండలం పెదమేడపల్లికి చెందిన మార్పిన రామారావు (57) ను కుటుంబ సభ్యులు వైజాగ్ తీసుకువెళ్లే క్రమంలో పెదమేడపల్లి గ్రామంలో జక్కువ నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఈ ప్రయాణ క్రమంలో మండలంలోని మదుపాడ గ్రామ సమీపానికి వచ్చేసరికి రామారావు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గమనించారు. దీంతో ఆర్టీసీ సిబ్బంది రామారావు మృతదేహాన్ని బస్సులో నుంచి బయటికి తీశారు. రామారావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులు వాహనంలో తమ స్వగ్రామం తీసుకువెళ్లారు.

# బెల్టు షాపులను నియంత్రించాలి

## ఎక్సైజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విజయనగరం,: జిల్లాలో పలు ప్రాంతాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నట్టు సమాచారం వుందని, దీనిపై ఎక్సైజ్ శాఖా పరంగా తక్షణం చర్యలు చేపట్టి వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆ శాఖ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో బెల్టుషాపులు నడుస్తున్నాయన్న సమాచారం తనవద్ద వుందని, వాటిని ఎక్సైజ్ శాఖ నియంత్రించలేని పక్షంలో తాను చర్యలు చేపట్టవలసి వస్తుందన్నారు. జిల్లా అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎక్సైజ్ శాఖపై సమీక్షించారు. పలు చోట్ల మద్యం దుకాణాల వద్దే బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్టు ఫిర్యాదులు వున్నాయని, అటువంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.







# నిందితులకు శిక్ష



ప్రజాస్వామ్యం, అనకాపల్లి, : అనకాపల్లి జిల్లా, బుచ్చయ్యపేట మండలం, వడ్డాది గ్రామంలోని ఉన్నటువంటి ఒక ప్రైవేట్ స్కూల్లో సాయంత్రం జరుగు ప్రైవేట్ క్లాస్ నిమిత్తం అదే స్కూల్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థిని స్కూల్ కి సుమారు 6 గంటలకు రాగా అదే స్కూల్లో పనిచేస్తున్నటువంటి మ్యాథ్స్ టీచర్ అయినటువంటి ద్వారపూడి గంగా ప్రసాద్, సదరు విద్యార్థినిని స్కూల్లో ఒక రూములో పెట్టి, ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆ విద్యార్థిని గట్టిగా అరవడంతో, ఆ టీచర్ ఆమెను వదిలి బయటికి వచ్చేసి అక్కడి నుండి పరారైపోగా, అమ్మాయి కేకలు విని స్కూలు ఆయా అయినటువంటి శివకుమారి వచ్చి విద్యార్థినిని ఏమైందని అడగగా, సదరు అమ్మాయి ఏడుస్తూ జరిగిన విషయం చెప్పడంతో ఆయా అయినటువంటి శివకుమారి సదరు అమ్మాయి తల్లిదండ్రులకు విషయం తెలియజేయగా, సదరు అమ్మాయి పేరెంట్స్ ఇరువురు వచ్చి, ఆమెను ఇంటికి తీసుకుని వెళ్ళిపోయినారు. తదుపరి తేదీ 06.02.2025న ఉదయం స్కూలుకు వస్తున్నటువంటి సదరు మ్యాథ్స్ టీచర్ను అమ్మాయి పేరెంట్స్ అడ్డుకొని స్కూలుకు తీసుకొని రాగా ఆ విషయం పోలీసులకు తెలియడంతో పోలీసు వారు సదర్ టీచర్ను స్టేషన్కు తరలించినారు. తదుపరి జరిగిన విషయంపై రిపోర్ట్ తీసుకొని 14 సంవత్సరాలు కలిగిన బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ పై కేసు నమోదు చేసి సదరు టీచర్ ని అరెస్ట్ చేసి, చోడవరం కోర్టుకి తరలించగా, జడ్జ్ గారు అతనికి 14 రోజులు జుడీష్యల్ రిమాండ్ ఇవ్వటం జరిగినది. తదుపరి అతనిని అక్కడ నుండి విశాఖపట్నం సెంట్రల్ జైల్ కి పంపటం జరిగినది. అదేవిధంగా జిల్లా ఎస్పీ తుహిన్ సింహ అనకాపల్లి జిల్లా ఆదేశాలు మేరకు జిల్లాలో ఉన్న అన్నీ స్కూల్, కాలేజీల నందు పోలీస్ వారు ప్రత్యేకంగా విద్యార్థులుతో "గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు బాలికలు, అమ్మాయిలు మీద జరిగే నేరాలు" గురుంచి అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతున్నదని, అదేవిధంగా జిల్లాలో ఉన్న అన్నీ స్కూల్, కాలేజీల నందు ఎవరైనా ఆకతయాలు తిరిగిన యెడల, అటువంటి వారి కోసం ప్రత్యేకంగా "షి టీమ్స్" మరియు "పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన వాహనాలుతో" తిరిగుతున్నాయని, అలాంటి వారిని ఎవరైనా గుర్తించిన యెడల తెలియజేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడతాయని ఈ ప్రెస్ నోట్ ద్వారా తెలియజేయటం అయినది.

# రీ-సర్వేపై సందేహాల నివృత్తికి ప్రత్యేక సెల్ ఏర్పాటు

## జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి



అనకాపల్లి, : భూ యజమానులకు, సర్వే సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బందికి, రి-సర్వేలో వచ్చిన సందేహాలు నివృత్తి చేయడానికి జిల్లా స్థాయిలో జిల్లా సర్వే మరియు భూమి" రికార్డుల కార్యాలయము, కలక్టరు ఆఫీసు, అనకాపల్లి నందు రీ-సర్వే నిపుణుల సెల్ ( ఏర్పాటు చేయడమైనదని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎ.పి. రీసర్వే ప్రోజెక్టులో భాగంగా పైలెట్ ప్రోజెక్టుగా మండలానికి ఒక గ్రామంచొప్పున రీ-సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రీసర్వేలో సందేహాల నివృత్తికి ఏర్పాటుచేసిన సెల్ కు రీ-సర్వే నిపుణుల సెల్ అధికారిగా సర్వే ఇనస్పెక్టరు ఎం.ఆర్.పి. బాబును నియమించడం జరిగిందని, సందేహాలు నివృత్తి చేయడానికి 9121622335 నెంబరులో కార్యాలయ పనిదినాలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. భూ యజమానులు, సర్వే సిబ్బంది మరియు రెవిన్యూ సిబ్బంది రి-సర్వేలో వచ్చిన సందేహాలు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకో వచ్చునని జాయింటు కలెక్టరు తెలిపారు.

# ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలి



జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ :విజయనగరం, ఫిబ్రవరి 07 : జిల్లాలో నైపుణ్యాభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన మహిళలంతా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. సాధించిన నైపుణ్యం తో మీరు ఉపాధి పొందుతూ మరో ముగ్గురికైనా ఉపాధి అవకాశాన్ని కల్పించాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్ లో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 15 ట్రేడ్ లలో శిక్షణ పొందిన 30 మంది యువ మహిళలకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనిట్ల స్థాపనకు ఎటువంటి పూచీకత్తు లు లేకుండా బ్యాంకు ల ద్వారా రుణాలను అందజేయడం జరుగుతుందని, ఎవరికీ ఏ రంగలో ఆసక్తి ఉంటే ఆ రంగం లో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో లీడ్ జిల్లా మేనేజర్ మూర్తి , స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రశాంత్ కుమార్, డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.



# గిరిజనులు అందని ద్రాక్షగా మిగిలిన ఉపాధి హామీ పథకం శీర్షిక స్పందించిన మండల ఉపాధి హామీ అధికారులు



పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండలం కేరింగి పంచాయతీలో మండల ప్రజా పరిషత్ అధికారి ఆధ్వర్యంలో ఏ పీ ఓ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ సేబి లచ్చయ్య కేరింగ్ సచివాలయం సమావేశం ఏర్పాటు చేసి జాబ్ కార్డులు లేని వారు సుమారు 12 మంది వరకు గుర్తించామని అలాగే జాబ్ కార్డు లో యాడ్ చేయవలసినవి .కేరింగ్ గ్రామంలో 8, కప్పరాయి గ్రామంలో 6, గుమ్మవలస గ్రామంలో 7, కొండమోసూరు గ్రామంలో 9, దొర్లఉద్దండి గ్రామంలో 7, పనుకువలస గ్రామంలో 8, కోదాడవలస గ్రామంలో 5, నందేడువలస గ్రామంలో 8, కొదలమడ గ్రామంలో 4 గుర్తించామని తెలియజేశారు. జాబ్ కార్డులు, అలాగే యాడింగ్ లు కూడా తక్షణమే కంప్లీట్ చేస్తామని ఏపీవో ,సర్పంచ్ కి తెలియజేశారు. కేరింగ్ పంచాయతీకి మట్టి రోడ్లు కావాలని సర్పంచ్ దరఖాస్తు చేసుకున్నారని వివరాలు పాసుమామిడివలస కొమ్మ మామిడి, కొండముసూరు %శీ% శిమిడిగుడ్డి వలస, కుందేలు గోడ గ్రామం బోయన రాము పొలము వరకు మట్టి రోడ్లు కోరారని ఏపీఓ సత్యనారాయణ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సోము నచ్చయ్య, ఏపీవో సత్యనారాయణ ,టెక్నికల్ అసిస్టెంట్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ సేబి నచ్చయ్యా ,పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం దినపత్రిక సమస్య ను మా దృష్టికి తీసుకువచ్చినందుకు ఏపీవో సత్యనారాయణ సర్పంచ్ సోమునచ్చయ్య ధన్యవాదాలు తెలియజేశారు.

# ‘ చిత్రహింసలు పెట్టారు, విమానంలోకి ఎక్కగానే కాళ్లు, చేతులు కట్టేశారు’

**అమెరికా, పంజాబ్, అక్రమ వలసదారులు**

**తన పాస్‌పోర్టు మీద వేసిన ముద్ర వల్ల తాను ఇక ఎన్నటికీ అమెరికా వెళ్లలేనని కుష్‌ప్రీత్ సింగ్ చెప్పారు.**

**సైనిక విమానంలో అమెరికా స్వదేశాలకు తిప్పి పంపిన భారతీయులలో పంజాబ్‌లోని ఫతేగఢ్ చురియాన్ పట్టణానికి చెందిన జస్పాల్ సింగ్ ఒకరు.**



ఆయన బీబీసీ ప్రతినిధి గురుప్రీత్ చావ్లాతో మాట్లాడారు. “అమెరికా అనే కల శాశ్వతంగా మూసుకుపోయింది” అని ఆయన బరువెక్కిన హృదయంతో చెప్పారు.అమెరికా చేరుకునేందుకు ఆయన ప్రయాణం రెండున్నరేళ్ల కిందట ప్రారంభమైంది. ఆ కలను నిజం చేసుకునే ప్రయత్నంలో ఆయన రూ. 40 లక్షలు ఖర్చు చేశారు. ఇప్పుడవన్నీ నష్టపోయినట్లే.జనవరి 29న అమెరికా 104 మంది భారతీయుల్ని సైనిక విమానంలో భారత దేశానికి పంపించింది. ఆ 104మందిలో జస్ప్రీత్ ఒకరు.2022లో తాను విజిటర్ వీసా మీద ఇంగ్లండ్ వెళ్లానని అక్కడ స్పెయిన్ నుంచి వచ్చిన పంజాబీ ఏజంట్‌ను కలిశానని జస్పాల్ సింగ్ చెప్పారు. 2024 జులైలో ఆయన యూరప్ చేరుకున్నారు. అక్కడ వివిధ దేశాల్లో ఆరు నెలలు గడిపిన తర్వాత పనామా అడవుల గుండా అమెరికా వెళ్లే మార్గాన్ని కనుక్కున్నారు.“అక్రమ మార్గంలో (డంకీరూట్) అమెరికా చేరుకునే ప్రయాణం చాలా ప్రమాదకరంగా ఉంది. ఆ మార్గంలో మగవాళ్లే కాకుండా ఆడవాళ్ల మృతదేహాలు కూడా చూశాను. కొన్ని అస్థిపంజరాలు కూడా కనిపించాయి” అని జస్పాల్ సింగ్ చెప్పారు.“కొండల్ని ఎక్కే సమయంలో, తినేందుకు మాకు చిన్న రొట్టెముక్క, ఒకటి లేదా రెండు బిస్కెట్లు మాత్రమే ఇచ్చేవారు” అని ఆయన చెప్పారు.అమెరికా సరిహద్దులు దాటి ఆ దేశంలో అడుగు పెట్టిన తర్వాత అమెరికా ఆర్మీ తమను అదుపులోకి తీసుకుందని జస్పాల్ సింగ్ అన్నారు.“వాళ్లు మమ్మల్ని అనేక రకాలుగా చిత్రహింసలు పెట్టారు. విమానంలోకి ఎక్కించిన తర్వాత చేతులు, కాళ్లు కట్టేశారు. ఆ విమానం అనేక ప్రాంతాల్లో ఆగింది. మేము అమృత్‌సర్ చేరుకున్న తర్వాత చేతులు, కాళ్లకున్న కట్లు ఊడదీశారు” అని ఆయన చెప్పారు.

**అమెరికా: అక్రమ వలసదారులంటూ సైనిక విమానాల్లోనే ఎందుకు వెనక్కి పంపుతోంది?**

హరియాణాలోని కురుక్షేత్రకు సమీపంలో ఉన్న ఇస్మాయిలాబాద్‌లో ఉండే రాబిన్ హండా తన కలలను నిజం చేసుకునేందుకు ఏడు నెలల కిందట అమెరికా వెళ్లారు.ఆయనను కూడా అమెరికా వెనక్కి పంపించింది. రాబిన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ చేశారు. మెరుగైన భవిష్యత్‌ను వెతుక్కుంటూ అమెరికా వెళ్లారు.‘ నెలరోజుల ప్రయాణంలో వివిధ ప్రాంతాల్లో ఆగాను. మార్గంలో అనేక కష్టాలు ఎదురయ్యాయి. కొన్నిసార్లు తినడానికి ఏమీ ఉండేది కాదు. సముద్రాల్లో, పడవ ప్రయాణాల్లో అనేక కష్టాలు పడ్డాను. కొంతమంది నా దగ్గరున్న డబ్బులు తీసుకెళ్లారు. అనేక సమస్యలు ఎదుర్కొన్నాను” అని హరియాణా బీబీసీ ప్రతినిధి కమల్ సైనీతో చెప్పారు రాబిన్.“జనవరి 22న నేను సరిహద్దుల్ని దాటి అమెరికాలో ప్రవేశించాను. ఆ తర్వాత న్యాయప్రక్రియ ద్వారా మమ్మల్ని సైన్యానికి అప్పగించారు. అక్కడ నుంచి వాళ్లు మమ్మల్ని ఒక క్యాంపుకు తీసుకెళ్లారు. క్యాంపులో వారు మమ్మల్ని నేరస్తుల్లా చూశారు” అని కన్నీటి పర్యంతం అయ్యారు.“క్యాంప్ నుంచి మమ్మల్ని ఎక్కడకు తీసుకెళుతున్నారో కూడా చెప్పలేదు. మా కాళ్లు చేతులు చైన్లతో కట్టేశారు. మా ముందున్న సైనిక విమానాన్ని చూడగానే మేము షాక్ తిన్నాం” అని హొండా వివరించారు.ఏజెన్సీ మోసం అయితే 6-7 నెలలు మేము వీధుల్లోనే గడపాల్సి వచ్చింది. వాళ్లు మమ్మల్ని చిత్రహింసలు పెట్టారు. మాకు కరెంట్ షాకులిచ్చారు” అని రాబిన్ చెప్పారు.“వాళ్లు మా పిల్లల్ని కొడుతున్న వీడియోలు మా దగ్గర ఉన్నాయి. పిల్లల్ని పంపించేందుకు అనేకమంది తల్లితండ్రులు ఇక్కడ భూముల్ని అమ్మారు. పిల్లలకు మంచి ఉద్యోగం వస్తుందని అనుకున్నాం. కానీ అలా జరగలేదు” అని రాబిన్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సమయంలో ఉద్వేగ భరితంగా కనిపించారు. ‘భూమి అమ్మేసిన తర్వాత నా కొడుకుకు పని లేకుండా పోయింది. నా పిల్లలు ఆకలి, దాహంతో చనిపోతారు’ అంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.ఫతేగఢ్ సాహిబ్ జిల్లాలోని కహాన్‌పురా గ్రామంలో జస్విందర్ సింగ్ 2024 అక్టోబర్‌లో అమెరికా వెళ్లారు.“రాత్రి పూట బాగా పొద్దు పోయిన తర్వాత జస్వీందర్ సింగ్‌ను పోలీసులు తీసుకొచ్చి ఇంట్లో వదిలి వెళ్లారు” అని ఆయన మామ కర్నైల్ సింగ్ చెప్పారు.“మా చేతులకు బేడీలు వేసి మమ్మల్ని అమెరికా నుంచి ఇక్కడకు తీసుకువచ్చారు” అని తన కుటుంబ సభ్యులకు చెప్పారు జస్వీందర్.జస్వీందర్ సింగ్‌ను అమెరికన్ అధికారులు అరెస్ట్ చెయ్యడానికి 22 రోజుల ముందు ఆయన అమెరికా చేరుకున్నారు.“ఇంటికి వచ్చేటప్పటికి జస్వీందర్ ఆరోగ్యం బాగా దెబ్బ తింది. మానసికంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడు” అని కర్నైల్ సింగ్ చెప్పారు.తర్వాతి రోజు ఉదయం జస్వీందర్ సింగ్ హటాత్తుగా అనారోగ్యం పాలవడంతో ఆయనను లుథియానా ఆసుపత్రిలో చేర్చారు.“క్యాంపులో తినడానికి తనకేమీ ఇవ్వలేదు, అప్పుడప్పుడూ సగం యాపిల్ లేదా ఏదైనా జ్యూస్ ఇచ్చేవారు” అని జస్వీందర్ తన కుటుంబ సభ్యులకు చెప్పారు.జస్వీందర్‌కు సోదరుడు ఉన్నారు. ఇద్దరూ గతంలో వ్యవసాయం చేసేవారు.2024లో ఆయనకు ఓ ఏజంట్ పరిచయం కావడంతో అమెరికా వెళ్లాలని భావించారు.జస్వీందర్ అమెరికా వెళ్లేందుకు తమ కుటుంబం రూ. 50 లక్షలు ఖర్చు చేసినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.“బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి, బంధువుల దగ్గర అప్పులు చేసి ఈ సొమ్ము సమకూర్చాం” అని వారు వెల్లడించారు.అమెరికా నుంచి భారతీయులను ప్రత్యేక విమానాలలో ఎందుకు తిప్పి పంపుతున్నారు, ట్రంప్ వచ్చాక ఏం జరగనుంది?

**భారతీయుల్ని తిప్పి పంపడంపై అమెరికా ఏమంటోంది?**

“అక్రమ వలసదారుల విమానం గురించి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు” అని భారతదేశంలో అమెరికా రాయబార కార్యాలయ అధికార ప్రతినిధి బీబీసీతో చెప్పారు.“అమెరికన్ల సంక్షేమం, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని అమెరికన్ వలస చట్టాలను అమలు చెయ్యడం తప్పనిసరి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారి విషయంలో అమెరికా చట్టాలకు లోబడి వ్యవహరిస్తున్నాం” అని ఆయన చెప్పారు.

**విదేశాంగమంత్రి రాజ్యసభలో ఏం చెప్పారు?**

“అక్రమ వలసల్ని ప్రోత్సహించడానికి మేము వ్యతిరేకం” అని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రాజ్యసభలో చెప్పారు. “అక్రమ వలసల్లో అనేక ఇతర అక్రమ విధానాలు ముడిపడి ఉన్నాయి” అని ఆయన అన్నారు.“అక్రమంగా అమెరికాకు వెళ్లి పట్టుబడిన భారతీయులు ఇతర నేరాలకు పాల్పడుతూ దొరికారు. వారు అమానవీయ పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వచ్చింది” అని జై శంకర్ అన్నారు.“అక్రమ వలసదారుల్ని తిప్పి పంపడం అంతర్జాతీయంగా ఆమోదం పొందిన విధానం కాదు. అసలు వెనక్కి పంపే ప్రక్రియ లేదు. ఇది అనేక ఏళ్లుగా జరుగుతోంది. 2009 నుంచి అమెరికా తిప్పి పంపిన భారతీయుల గురించి సమాచారం నేను అందించాను” అని విదేశాంగమంత్రి చెప్పారు.“అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపే ప్రక్రియలో వారి చేతులకు బేడీలు వేస్తారు. అయితే మహిళలు, పిల్లల విషయంలో అలా చెయ్యడం లేదని వారు మాకు చెప్పారు. మార్గంలో అవసరమైన వారందరికీ ఆహారం, వైద్య సాయం అందిస్తామని అమెరికా సమాచారమిచ్చింది” అని జై శంకర్ రాజ్యసభకు వివరించారు.“పౌర విమానాలకు అమలు చేసే నియమావళి సైనిక విమానాలకు కూడా వర్తిస్తుంది. భారతీయుల్ని క్షేమంగా తీసుకువచ్చేందుకు మేము నిరంతరం అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం. అక్రమ వలసల్ని అరికట్టేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఏజంట్లపై కఠినంగా వ్యవహరిస్తాం. అమెరికా నుంచి తిరిగి వచ్చిన భారతీయుల ద్వారా వారి సమాచారాన్ని సేకరిస్తున్నాం” అని జై శంకర్ చెప్పారు.అమెరికా తిప్పి పంపుతున్న భారతీయుల చేతులకు బేడీలు వెయ్యడాన్ని ఖండిస్తూ పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ “ఎక్స్”లో మెసేజ్ పోస్ట్ చేశారు.“అమెరికా తీరు తీవ్రంగా అక్షేపించదగిన అంశం. మన దేశ పౌరుల చేతులకు బేడీలు, ఇనుప గొలుసులు వేసి పంపించడం మన దేశానికి అవమానకరం. మానసికంగా, ద్వారా గాయాలపై కారం చల్లినట్లు వ్యవహరిస్తోంది” అని తన సందేశంలో రాశారు.ఈ వ్యవహారాన్ని ప్రతిపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ప్రస్తావించారు. దీనిపై చర్చను చేపట్టాలని కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాకూర్ నోటీస్ ఇచ్చారు. ఇది అమానవీయమని ఆయన వ్యాఖ్యానించినట్లు ది హిందూ పత్రిక పేర్కొంది.లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వాయిదా తీర్మానం ఇచ్చారు.అమృత్ సర్ ఎంపీ గురుజిత్ సింగ్ అహ్లుజా ఈ వ్యవహారంపై సమాచారం ఇవ్వాలని విదేశాంగ మంత్రి జై శంకర్ నోటీస్ ఇచ్చారు.అమెరికా భారతీయుల్ని అమానవీయ రీతిలో వెనక్కి పంపిందని ఆయన ఆరోపించారు. వారి కాళ్లు, చేతులకు బేడీలు వెయ్యడం దారుణం అన్నారు.“విమానం లోపల వారిని అలా ఉంచడం సిగ్గు చేటు. భారతీయుల కాళ్లు, చేతులకు బేడీలు వేసి, చైన్లతో కట్టేసి పంపడం అవమానకరం. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం” అహ్లూజా విమర్శించారు.

## ట్రంప్ అంటేే భయమా?
## హార్లీ డేవిడ్‌సన్‌పై ఇండియాలో సుంకాల తగ్గింపు



ఇండియా గత వారం మోటార్ సైకిళ్లపై దిగుమతి సుంకాలు తగ్గించింది. 1600సీసీ కంటే ఎక్కువ సామర్థ్యం గల ఇంజిన్లతో అధిక బరువు ఉండే బైక్‌లపై టారిఫ్ 50 నుంచి 30 శాతానికి.. చిన్న బైకులపై సుంకం 50 నుంచి 40 శాతానికి తగ్గించింది.హార్లీ డేవిడ్‌సన్ బైక్స్ భారత్‌లోకి ప్రవేశించడాన్ని సులభతరం చేయడానికి ఈ చర్యలు ప్రోత్సాహాన్నిస్తాయి.అమెరికా చేస్తున్న సుంకాల బెదిరింపులను తిప్పికొట్టాలని భారత్ భావిస్తోంది.గత ఏడాది అమెరికా నుంచి భారత్‌కు రూ. 26 కోట్ల విలువైన మోటార్ సైకిళ్లు ఎగుమతి అయ్యాయి.పొరుగు దేశాలు, మిత్ర దేశాలు, అలాగే అతిపెద్ద ప్రత్యర్థిగా భావించే చైనా వంటి దేశాలపైనా డోనల్డ్ ట్రంప్ వాణిజ్యపరమైన చర్యలు తీసుకుంటున్నారు.అయితే ఈ ప్రభావం ఇంతవరకు భారత్‌పై లేదు.భారత్ ఇప్పటికే సుంకాల తగ్గించడంతో ట్రంప్ సంతృప్తి చెందారా? లేదంటే భారత్‌పై పన్నుల భారం మోపేందుకు సిద్ధమవుతున్నారా అనేది తేలాల్సి ఉంది.‘కెనడా, మెక్సికో నిజానికి అమెరికాకు రెండు చేతుల్లాంటివి. ట్రంప్ ఆ రెండు దేశాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే...భారత్‌పై కూడా చాలా తేలిగ్గా అలాంటి చర్యలు తీసుకోగలరు” అని దిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(జీటీఆర్ఐ) ఫౌండర్ అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.గత నెల చివరి వారంలో ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో.. వాణిజ్య సమతుల్యత కోసం అమెరికా నుంచి భారత్ మరిన్ని ఆయుధాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేశారు.మొదటిసారి అధ్యక్షునిగా ఉన్న సమయంలో ట్రంప్ భారత్ సుంకాలపై విమర్శలు గుప్పించారు.హార్లీ డేవిడ్‌సన్‌పై వందశాతం సుంకం విధించడంపై ట్రంప్ పదే పదే విమర్శలు చేశారు. అది ఆమోదయోగ్యం కాదన్నారు.భారత్‌ను “సుంకాల రాజు”గా ట్రంప్ గతంలో ఆరోపించారు.వాణిజ్య సంబంధాల విషయంలో భారత్ భారీగా దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శలు చేశారు.అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా భారత్ వాణిజ్య మిగులు సాధిస్తోంది. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 16 లక్షల కోట్ల రూపాయలు (190 బిలియన్ డాలర్లు) దాటింది.2018 నుంచి అమెరికాకు వస్తువుల ఎగుమతులు 40శాతం పెరిగి రూ. 10 లక్షల కోట్లకు (123 బిలియన్ డాలర్లు) చేరుకున్నాయి.సేవల వాణిజ్యం 22 శాతం పెరిగి రూ. 5.7 లక్షల కోట్లకు (66 బిలియన్ డాలర్లు) చేరుకున్నాయి.అదేసమయంలో భారత్‌కు అమెరికా ఎగుమతులు రూ. 6.1 లక్షల కోట్లు (70 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి.మరోవైపు భారత్ శాటిలైట్ గ్రౌండ్ ఇన్‌స్టలేషన్ల మీద దిగుమతి పన్నులు వసూలు చేయడం లేదు.2023లో అమెరికా నుంచి భారత్‌కు ఈ ఎగుమతుల విలువ రూ. 800 కోట్లు (92మిలియన్ డాలర్లు).2023లో భారతదేశానికి అమెరికా చేసిన ఎగుమతుల్లో ముడి చమురు, రూ. 12 లక్షల కోట్లు విలువైన పెట్రోలియం ఉత్పత్తులు సహా ఎల్ఎన్‌జీ, బొగ్గు, వైద్య పరికరాలు, శాస్త్రీయ పరికరాలు, స్క్రాప్ లోహాలు, టర్బోజెట్‌లు, కంప్యూటర్లు, బాదం పప్పులు ఉన్నాయి.“భారత్ సుంకాల విధానాలను ట్రంప్ విమర్శించినప్పటికీ, తాజా తగ్గింపులు వివిధ రంగాలలో అమెరికా ఎగుమతులను పెంచేందుకు తోడ్పడతాయి” అని శ్రీవాస్తవ చెప్పారు.“ ప్రపంచ వాణిజ్య వాతావరణం ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ ...టెక్నాలజీ, ఆటోమొబైల్స్, పారిశ్రామిక, వ్యర్థాల దిగుమతులపై కీలకమైన సుంకాల కోతలతో భారతదేశం వాణిజ్యాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు కనిపిస్తోంది” అని ఆయనన్నారు.వస్త్రాలు, ఔషధాలు, ఇంజనీరింగ్ వస్తువుల నుంచి పెట్రోలియం ఆయిల్స్, యంత్రాలు కట్ డైమండ్స్ వరకు విభిన్నమైన వస్తువులను భారత్ ఎగుమతి చేస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, ఆటోపార్ట్స్, రొయ్యలు, బంగారు ఆభరణాలు, పాదరక్షలు ఇనుము, ఉక్కును రవాణా చేస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది.

## మేక్ ఇన్ ఇండియాతో మళ్లీ సుంకాలు పెరిగాయంటున్న నిపుణులు
## ‘మేక్ ఇన్ ఇండియా’తో పెరిగిన సుంకాలు





భారత్ ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత రక్షణాత్మక ఆర్థిక వ్యవస్థలలో ఒకటి. “విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నియంత్రించే పాలనా వ్యవస్థల్లో భారత్ ఒకటి” అని 1970లలో, అమెరికన్ రాజకీయ శాస్త్రవేత్త జోసెఫ్ గ్రికో అభివర్ణించారు.ఈ విధానం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశ ఎగుమతి వాటాలో తగ్గుదలకు దారితీసింది.

## 1948లో 2.42గా ఉన్న వాటా 1991 నాటికి 0.51కి తగ్గిపోయింది.

అయితే, 1990 తరువాత భారత్ ఎట్టకేలకు సుంకాలను తగ్గించడం మొదలుపెట్టింది. 1990లో 80శాతం ఉన్న సగటు సుంకాలను 2008నాటికి 13శాతానికి తగ్గించింది.అయితే భారతదేశంలో తయారీని పెంచడానికి మోదీ ప్రారంభించిన”మేక్ ఇన్ ఇండియా” విధానంతో సుంకాలు మళ్లీ 18 శాతానికి పెరిగాయి.చైనా, దక్షిణ కొరియా, ఇండోనేషియా, థాయిలాండ్ వంటి ఇతర ఆసియా దేశాలు నిర్ణయించిన సుంకాల కంటే ఇది ఎక్కువ.

## అమెరికా లక్ష్యం భారతేనా..?

ట్రంప్ ‘అమెరికా ఫస్ట్’ విధానంలో భారత్ మొదటి లక్ష్యమని వాణిజ్య నిపుణులు బిశ్వజిత్ ధర్



నమ్ముతున్నారు.‘అమెరికా ఫస్ట్’ విధానంలో ఎక్కువ దిగుమతుల సుంకాలు విధించేవారిపై చర్యలు తీసకోవడం, వాణిజ్య విధానాలు మదింపు చేయడమనే అంశాలున్నాయని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ అమెరికాకు ఇప్పటికీ ఒక సమస్యగా ఉందని ఆయన అన్నారు.అమెరికా నుంచి వచ్చే బాదం, ఆపిల్స్, శనగలు, పప్పుధాన్యాలు, వాల్‌నట్‌లపై సుంకాలను భారతదేశం తగ్గించింది. కానీ ట్రంప్ మరిన్ని వస్తువులపై సుంకాలు తగ్గించాలని డిమాండ్ చేసే అవకాశం ఉంది. అయితే, భారత్‌లో వ్యవసాయం చుట్టూ ఉన్న రాజకీయ సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని మనం దృఢంగా ఉండవచ్చు.“ఇక్కడే మనం గట్టిగా బేరమాడుతాం. అక్కడే సమస్యలు తలెత్తవచ్చు” అని ధార్ హెచ్చరిస్తున్నారు.అయితే, చైనాను ఎదుర్కొనే క్వాడ్ సభ్యదేశంగా అమెరికాతో భారతదేశ వ్యూహాత్మక సంబంధాలు ఘర్షణను తగ్గించడంలో సహాయపడతాయి. అమెరికా వెనక్కి పంపిస్తున్న సరైన పత్రాలు లేని భారతీయ వలసదారులను తిరిగి పంపించాలని భారత్ అనుకోకపోవడం కూడా సానుకూల సంకేతాన్ని పంపిందని ధర్ విశ్లేషించారు.ట్రంప్‌తో మోదీకి ఉన్న వ్యక్తిగత అనుబంధం కూడా ప్రయోజనం కలిగిస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ట్రంప్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెలలో అమెరికాలో పర్యటించనున్నట్టు తెలుస్తోంది. ఈ పర్యటనలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

## రాష్ట్రంలో తొలిసారిగా
## విశాఖలోని పోర్టు స్టేడియంలో ‘స్నో స్టేషన్ ‘
### ప్రారంభించిన చైర్మన్ డాక్టర్ మదియాన్ అంగముత్తు.



విశాఖపట్నం : రాష్ట్రంలోనే తొలిసారిగా విశాఖలోని పోర్టు స్టేడియంలో మంచుతో కూడిన ‘స్నో స్టేషన్’ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పోర్టు చైర్మన్ డాక్టర్ మదియాన్ అంగముత్తు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం అక్కయ్యపాలెంలోని పోర్టు స్టేడియంలో ఏర్పాటుచేసిన ‘స్నో స్టేషన్’ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలోని టైప్ -1 అయినటువంటి బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి నగరాలలో స్నో స్టేషన్లు ఉన్నాయన్నారు. టైప్ -2 సిటీలో ఇవి లేవని, తొలిసారిగా రాష్ట్రంలోని విశాఖ నగరంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీని ఏర్పాటుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని వెల్లడించారు. కాశ్మీర్ డార్జిలింగ్ వంటి మంచు ప్రాంతాలకు వెళ్లకుండానే ఇక్కడే మంచు అందాలను తిలకించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ స్నో స్టేషన్ సందర్శించే వారికి మంచు కొండల్లో పర్యటించే అనుభూతి కలుగుతుందన్నారు. సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించే విధంగా టెంపరేచర్ -5 నుండి -8 డిగ్రీలు ఉండేలా మెయింటైన్ చేస్తున్నామని ఆయన తెలిపారు. తప్పనిసరిగా విశాఖ వాసులతోపాటు, రాష్ట్రంలోని ప్రజలు కూడా ఈ స్నో స్టేషన్ సందర్శించి కొత్త అనుభూతిని పొందుతారని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా టూరిస్టులు ఇటువంటి ప్రదేశాల్లో ఎంజాయ్ చేయడానికి ఇష్టపడతారన్నారు. ప్రారంభ కార్యక్రమంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, పోర్టు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 10



పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండలం గురువు నాయుడుపేట పి హెచ్సి పరిధిలో ఫిబ్రవరి 10న జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తామని డాక్టర్ ఎస్. సురేష్ చంద్రదేవ్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ సురేష్ చంద్ర మాట్లాడుతూ మా పీహెచ్ఈ పరిధిలో 73 అంగన్వాడి సెంటర్లు 1881 మంది పిల్లలకు, 68 స్కూలు ల్లో2801 మంది పిల్లలకు, పాఠశాలలు వెళ్ళని 71 మంది పిల్లలను గుర్తించామని వీరికి ఫిబ్రవరి 10వ తారీఖున జరిగే జాతీయ నులుపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అల్బ:ండజోల్400మి. గ్రా. మాత్రలు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలకు, కళాశాలకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అలాగే 1-5 వయసు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో, 6-19 వయసు పిల్లలకు పాఠశాల, కళాశాల మాత్రలు ఇవ్వబడతాయని తెలియజేశారు. మాత్రలు ఏ ఒక్కరి చేతికి ఇవ్వరాదని ,ఇంటికి పంపరాదని అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలు కళాశాలలో మాత్రమే పిల్లలకి ఇవ్వాలని తెలియజేస్తూ కోవిడ్-19 భద్రత మార్గదర్శకాలు పాటించాలని డాక్టర్ ఎస్ సూర్యా చంద్ర దేవ్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి, సూపర్వైజర్ హెచ్ ఎస్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## టిడిపిలోకి భారీ చేరికలు



గజపతినగరం:: దత్తిరాజేరు మండలం వంగర గ్రామ సర్పంచ్ దత్తి నారాయణ అప్పలనాయుడు తోపాటు ఆ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పి వి వి గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, కోరాడ కృష్ణ, ఈశ్వరరావు, వైకుంఠం ప్రదీప్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచగవ్యతో అధిక దిగుబడులు



:పాచిపెంట మన్యం జిల్లా.. అన్ని పంటలకుపూత మరియు పిందె దశలో రెండుసార్లు పంచగవ్య ఎకరానికి రెండు లీటర్లు పిచికారీ చేసుకుంటే 20 అన్ని పంటలలో నుండి 30% అధిక దిగుబడులు పొందటమే కాకుండా మంచి నాణ్యత కలిగిన దిగుబడులు వస్తాయని వ్యవసాయ అధికారి తిరుపతిరావు అన్నారు. హాజరు గ్రామంలో ఎల్ టు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతు మర్రి రాజారావు తన జీడి తోటలలో పిచికారి కోసం 20 లీటర్ల పంచగవ్యను తయారు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఒక ఎకరానికి రెండు లీటర్లకు అయ్యే పంచగవ్య ఖర్చు కేవలం 100 రూపాయలు మాత్రమే అని పూత మరియు పిందే దశలలో పిచికారి చేసుకుంటే అత్యధిక దిగుబడులు పొందవచ్చని ఇప్పటికే మండలంలో బొబిలి వలస విశ్వనాథపురం గ్రామాలలో పంచగవ్యను వినియోగించి మంచి దిగుబడి పొందిన రైతులు ఉన్నారని తెలిపారు. పంచగవ్య తయారీ: 5 కిలోల ఆవు పేడకు అరకిలో నెయ్యి కలిపి నాలుగు రోజులు ఉదయం సాయంత్రం బాగా కలుపుతూ ఉండాలని ఐదవ రోజు ఆవు మూత్రం మూడు లీటర్లు ఆవు పెరుగు ,రెండు లీటర్లు ఆవు పాలు, రెండు లీటర్లు కొబ్బరి నీళ్లు మూడు లీటర్లు, డజను బాగా మగ్గిన అరటి పండ్లు, ఒక కేజీ బెల్లం ,మూడు లీటర్ల జీలుగా కళ్ళు, ఒక కిలో బూడిద గుమ్మడికాయ గుజ్జు ,కలిపి 15 రోజులపాటు మురగనివ్వాలి. ఉదయం సాయంత్రం కాసేపు కర్రతో సవ్య దిశలో కలుపుతూ ఉండాలి 21 రోజులకు పంచగవ్య తయారుగా ఉంటుంది. మూడు లీటర్ల పంచగవ్యను 100 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య యల్ వన్ శ్రీను సురేష్ ఐ సి ఆర్ పి కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో బి వి జే పాత్రు



:పాచిపెంట మన్యం జిల్లా.. ఈరోజు పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో ఉపాధి పనులు పరిశీలించడం జరిగిందని మేటీలు, ఉపాధి పని వేతనదారులతో కలసి వాళ్లకున్న సమస్యల్ని అడిగి తెలుసుకుని ఫీల్డ్ అసిస్టెంట్ మస్టర్ వివరాలు పని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో బి వి జె పాత్రుతో పాటు ఏపీవో సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## గుట్కా పోగాకు విక్రయిస్తున్న సోహన్లాల్ అరెస్ట్

తెలంగాణ బ్యూరో : గుట్కా పొగాకు విక్రయిస్తున్న సోహన్లాల్ నీ అరెస్ట్ చేసిన ఘట్కేసర్ పోలీసులు. ఘట్కేసర్ సీఐ పరశురామ్ తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఎదులాబాద్ లో



నిషేధిత గుట్కా, పొగాకు ప్యాకెట్లను కలిగిన సోహన్లాల్ అనే వ్యక్తిని అరెస్టు. సుమారు 25వేల నిషేధిత గుట్కా, పొగాకు ప్యాకెట్లు స్వాదీనం. బోడుప్పల్ విజయనగర్ కాలనీకి చెందిన సోహన్లాల్, బేగం బజార్ నుండి తక్కువ ధరలకు తీసుకొచ్చి ఘట్కేసర్ పరిసర ప్రాంతాలలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు పోలీసులకు నేరం ఒప్పుకున్నాడు. ఇందులో ఎవరెవరు ఉన్నారు అని దానిపై పూర్తిగా విచారిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com